


మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news

PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 3 సంచిక : 192 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | ఆదివారం 01-12-2024







## ఏపీ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం...

# గుడ్ న్యూస్..!!

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడమే లక్ష్యంగా అడుగులు


- డిసెంబర్ రెండోవ తేది నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల జారీకి సంబంధించిన దరఖాస్తులు స్వీకరించబోతోంది
- ప్రస్తుతం రేషన్ కార్డులకు సంబంధించి అమలులో ఉన్న నిబంధనలలో మార్పులు చేర్పులు
- ఇతర సర్వీసులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించాలని భావిస్తోంది
- గత నాలుగేళ్లుగా అందరికీ కొత్త రేషన్ కార్డుల జారీకి అవకాశం లేకుండా పోయింది
- గత ప్రభుత్వం ఏదో ఒక సాకు చెప్పి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకుండా క్యాన్సిల్ చేసింది
- అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేస్తామని ప్రభుత్వం స్పష్టరేస్తోంది
- మొత్తానికి ఏపిలో నాలుగేళ్ల తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డుల మంజూరు చేసేలా ప్రభుత్వం అడుగులు

2లో



ఏపీ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. డిసెంబర్ రెండోవ తేది నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల జారీకి సంబంధించిన దరఖాస్తులు స్వీకరించబోతోంది. ప్రస్తుతం రేషన్ కార్డులకు సంబంధించి అమలులో ఉన్న నిబంధనలలో మార్పులు చేర్పులు చేసి.. ఇతర సర్వీసులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించాలని భావిస్తోంది. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయకపోవడం.. మంజూరు చేసిన కార్డులకు కోతలు విధించడం.. నిబంధనలు సడలించకుండా కఠినంగా వ్యవహరించటంతో.. గత నాలుగేళ్లుగా అందరికీ కొత్త రేషన్ కార్డుల జారీకి అవకాశం లేకుండా పోయింది. దీంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఎన్నోసార్లు గత ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా కూడా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. ప్రత్యక్షంగా పరోక్షంగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తే పథకాలు తీసుకునే లబ్ధిదారుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉందని గత ప్రభుత్వం పూర్తిగా రేషన్ కార్డులను కోత విధించింది. ప్రతి ఆరు నెలలకు కొత్త రేషన్ కార్డులను గత ప్రభుత్వం మంజూరు చేస్తామని హామీ ఇచ్చినా కూడా.. ఏదో ఒక సాకు చెప్పి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకుండా క్యాన్సిల్ చేసింది. ఈ నేపథ్యంలో అటువంటి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కొత్త పథకాలకు లేదా గుర్తింపు

> ఏపీ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. డిసెంబర్ రెండోవ తేది నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల..



## దేశంలో పింఛను ఎక్కువగా ఇచ్చే

# రాష్ట్రం మనదే..

- అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్రంలో 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం
- పింఛన్ల కింద ఐదు నెలల్లో రూ.18వేల కోట్లు ఇచ్చాం
- పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇచ్చాం
- పింఛను 3 నెలలకోసారి తీసుకునే సౌకర్యం కల్పించాం
- లబ్ధిదారుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఇలా ఏర్పాటు చేశాం
- ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నా..
- అనంతపురం జిల్లా అంటే నాకు ప్రత్యేక అభిమానం
- రాయదుర్గం ప్రజల్లో వెలుగులు నింపే బాధ్యత తీసుకుంటాం
- హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు చేశాం
- రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టాం
- ఇక్కడున్న నేమకల్లు ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత మాది
- రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని హామీ ఇచ్చా..
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**నేమకల్లు:** అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో పింఛన్ల పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో సీఎం ప్రసంగించారు. రాష్ట్రంలో 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. "దేశంలో పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదే. పింఛన్ల కింద ఐదు నెలల్లో

..2వ పేజీలో



## అధికార యంత్రాంగం...

# అప్రమత్తంగా ఉండాలి

- 'ఫెయింజల్' తుపానుపై చంద్రబాబు సమీక్ష
- పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి చర్యలు చేపట్టాలి
- ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముంది

**అమరావతి:** 'ఫెయింజల్' తుపానుపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష చేపట్టారు. విపత్తు నిర్వహణ శాఖ, కలెక్టర్లు, సీఎంవో, రియల్ టైం గవర్నెన్స్ అధికారులతో చర్చించారు. అన్ని స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం శుక్రవారం మధ్యాహ్నానికి తుపానుగా మారినట్లు భారత వాతావరణశాఖ పేర్కొంది. దీనికి ఫెయింజల్‌గా నామకరణం చేశారు. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ శనివారం మధ్యాహ్నానికి కారైకాల్ (పుదుచ్చేరి), మహాబలిపురం (తమిళనాడు) మధ్యలో తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. ఈ కారణంగా ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం ఇన్‌ఛార్జి డైరెక్టర్ కేవీఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాల్లో ఆకస్మికంగా వరదలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు.



## తిరుమలలో రాజకీయ ప్రసంగాలపై

# నిషేధం..!!

తిరుమలలో రాజకీయ, ద్వేషపూరిత ప్రసంగాలను నిషేధించాలని తితిదే నిర్ణయం

- తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణానికి ఆటంకం కలుగుతోంది
- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

శ్రీవారి ఆలయ పవిత్రత, ఆధ్యాత్మిక ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు తిరుమలలో రాజకీయ, ద్వేషపూరిత ప్రసంగాలను నిషేధించాలని తితిదే నిర్ణయించింది.

**తిరుమల:** శ్రీవారి ఆలయ పవిత్రత, ఆధ్యాత్మిక ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు తిరుమలలో రాజకీయ, ద్వేషపూరిత ప్రసంగాలను నిషేధించాలని తితిదే నిర్ణయించింది. గత కొంత కాలంగా కొందరు రాజకీయ నాయకులు దర్శనానంతరం ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ప్రసంగాలు, విమర్శలు చేయడం పరిపా టిగా మారింది. దీంతో తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణానికి ఆటంకం కలుగుతోంది. ఈ నేపథ్యంలో రాజకీయ ప్రసంగాలను నిషేధించాలని తితిదే బోర్డు ఇటీవల తీర్మానించింది. దీన్ని తాజాగా అమలులోకి తీసుకువచ్చింది. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

## బియ్యం అక్రమ రవాణాపై పవన్ సీరియస్...

# ఆ విషయాన్ని స్వాగతిస్తున్నాం..!!

అక్రమంగా బియ్యం రవాణా చేసిన అంశాన్ని గతంలో ప్రశ్నించాం..

- ఇప్పుడు ఆ ప్రాంతంలో పవన్ పర్యటన ద్వారా తమ వాదనకు బలం చేకూరింది
- రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు
- తనిఖీల్లో భాగంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా, గోదాముల్లో నిల్వలు బయటపడ్డాయ
- ఇవన్నీ కాకినాడ పోర్టు నుంచి నౌకల ద్వారా తరలిస్తున్నట్లు గుర్తించారు..
- విదేశాలకు బియ్యం అక్రమంగా తరలించడంతో బయటకొచ్చాయి
- గత ప్రభుత్వం అనుసరించిన ప్రజావ్యతిరేక విధానాలపై భాజపా గళం వినిపించింది
- పార్లమెంటు సమావేశాల్లోనే పలు అభివృద్ధి అంశాలపైనా మాట్లాడతామని చెప్పారు
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

> బియ్యం అక్రమ రవాణాపై తనిఖీలు జరుగుతున్నాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.

**అమరావతి:** బియ్యం అక్రమ రవాణాపై తనిఖీలు జరుగుతున్నాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అనేక సందర్భాల్లో భాజపా ఈ అంశంపై పోరాడుతూనే ఉందన్నారు. ఈవిషయాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్



కల్యాణ్ సీరియస్‌గా తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కాకినాడ పోర్టును కేంద్రంగా చేసుకొని విదేశాలకు అక్రమంగా బియ్యం రవాణా చేసిన అంశాన్ని తాము కూడా గతంలో ప్రశ్నించామని.. ఇప్పుడు ఆ ప్రాంతంలో పవన్ పర్యటన ద్వారా తమ వాదనకు బలం చేకూరిందని చెప్పారు. రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వివిధ ప్రాంతాల్లో చేసిన తనిఖీల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా, గోదాముల్లో నిల్వలు బయటపడ్డాయన్నారు. ఇవన్నీ కాకినాడ పోర్టు నుంచి నౌకల ద్వారా తరలిస్తున్నట్లు గుర్తించారని చెప్పారు. గత ప్రభుత్వంతో,

..2లో..

పల్లె సాక్షి
APTEL 2022 / 16109
pallesakshi2022@gmail.com



# ఏపీ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్..!!

(మొదటిపేజి తరువాయి)

కోసమో రేషన్ కార్డుల జారీలో వివక్ష చూపమని కూటమి ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయడమే లక్ష్యంగా పేదలందరినీ ఆదుకొని వారికి అండగా నిలిచేందుకే కూటమి ప్రభుత్వం ఉందని.. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఏపీ వ్యాప్తంగా రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులు 30,611 కాగా.. స్విటింగ్ కోసం వచ్చిన కార్డులు 46,918 వరకు ఉన్నాయి. కార్డులో సభ్యుల చేర్పుల కోసం మార్పుల కోసం 2,13,007.. తొలగింపు కోసం 36,588.. చిరునామాల మార్పు కోసం 8263, కార్డు సరెండర్ కోసం 685.. మొత్తం 3,36,072 దరఖాస్తులు ఇప్పటివరకు పెండింగ్లో ఉన్నాయి. వారితో పాటు రాష్ట్రంలో కార్డు కోసం ఎదురుచూస్తున్న వారందరూ కూడా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. డిసెంబర్ నెల ఆఖరిలోపు దరఖాస్తును పరిశీలన ప్రక్రియను పూర్తి చేసి అర్హులైన వారందరికీ కూడా సంక్రాంతి కానుకగా కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. మొత్తానికి ఏపిలో నాలుగేళ్ల తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డుల మంజూరు చేసేలా ప్రభుత్వం అడుగులు వేస్తుంది.

### బియ్యం అక్రమ రవాణాపై పవన్ సీరియస్..

## ఆ విషయాన్ని స్వాగతిస్తున్నాం

**(మొదటిపేజి తరువాయి)** ఆ పార్టీతో సంబంధం ఉన్న నాయకుల పేర్లు.. విదేశాలకు బియ్యం అక్రమంగా తరలించడంతో బయటకొచ్చాయన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన ప్రజావ్యతిరేక విధానాలపై భాజపా గళం వినిపించిందన్నారు. వైఎస్సార్ జిల్లాలోని ఆర్టీపీపీ బూడిద తరలింపుపై జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకరరెడ్డి వర్గీయుల మధ్య తలెత్తిన వివాదం గురించి పురందేశ్వరిని మీడియా ప్రశ్నించింది. దీంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు వారిద్దరినీ పిలిచారని.. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సీఎంకు తన వివరణను ఇచ్చారని చెప్పారు. ఇది ఆ ఇద్దరి నాయకుల మధ్య వ్యాపార సంబంధ అంశమన్నారు. రాష్ట్రానికి తీసుకురావాల్సిన నిధుల గురించి కేంద్రంతో చర్చిస్తున్నామని.. పార్లమెంటు సమావేశాల్లోనే పలు అభివృద్ధి అంశాలపైనా మాట్లాడతామని చెప్పారు. 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రాజమహేంద్రవరం నియోజకవర్గానికి రూ.98 కోట్లను అఖండగోదావరి అభివృద్ధికి కేటాయించిందని అన్నారు.

## మంత్రి నారాలోకేశ్‌ను కలిసిన మంచు విష్ణు..

**టాలీవుడ్ ప్రముఖ నటుడు, మా అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను ప్రత్యేకంగా కలిశారు. శనివారం (నవంబర్ 30) వీరిద్దరూ పలు విషయాలపై మాట్లాడుకున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు ట్విట్టర్ ద్వారా వెల్లడించారు.**

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను టాలీవుడ్ హీరో మంచు విష్ణు ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా సినిమా ఇండస్ట్రీతో పాటు పలు విషయాలపై



మాట్లాడుకున్నారు. అనంతరం నారా లోకేశ్ తో భేటీకి సంబంధించిన విషయాలను ట్విట్టర్ ద్వారా పంచుకున్నాడు మంచు విష్ణు. 'మై బ్రదర్, ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిశాను. ఎన్నో విషయాలపై చర్చించుకున్నాం. ఆయన పాజిటివ్ ఎనర్జీ నిజంగా అద్భుతం. మీరు మరెన్నో విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నాను. హర హర మహాదేవ' అని ట్విట్టర్ లో రాసుకొచ్చాడు మంచు విష్ణు. అయితే నారా లోకేశ్ తో ఎందుకు భేట అయ్యాడో మాత్రం క్లారిటీగా చెప్పలేదు మంచు వారబ్బాయి. ఇదిలా ఉంటే ఇప్పుడు మంచు విష్ణు హీరో, నిర్మాతగానే కాకుండా మా అసోషియేషన్ అధ్యక్షుడు కూడా. అలాగే విద్యా వేత్త కూడా. మంచు మోహన్ ప్రారంభించిన విద్యానికేతన్ విద్యాసంస్థలతో పాటు మోహన్ బాబు యూనివర్శిటీ బాధ్యతలను కూడా అతను చూసుకుంటున్నారు. ఈ క్రమంలో ఎంబీయూ పని మీదనే నారా లోకేశ్ తో మంచు విష్ణు సమావేశమయ్యారని తెలుస్తోంది. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం తన డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప సినిమాతో బిజీగా ఉంటున్నాడు మంచు విష్ణు. 'మహాభారతం' సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. మహాకవి ధూర్జటి రాసిన శ్రీకాళహస్తీశ్వర మహత్యంలోని భక్త కన్నప్ప చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ మూవీలో ప్రభాస్ శివుడిగా కనిపించనున్నాడు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్, నయన తార, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా తదితర స్టార్ నటీనటులు వివిధ పాత్రల్లో మెరవనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 25న ఇది విడుదల కానుంది.

## తుఫాన్ బీభత్సం..!

### ఏపీలో ఈ ప్రాంతాలకు భారీ రెయిన్ అలెర్ట్..

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను గత 6 గంటల్లో గంటకు 13 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ ఈ రోజు 30 నవంబర్ 2024 భారత



కాలమానం ప్రకారం ఉదయం 08.గం.30 ని .లకు ,ఉత్తర అక్షాంశం 12 .3 డిగ్రీ తూర్పు రేఖాంశం 80.9 డిగ్రీవద్ద అదే ప్రాంతము లో కేంద్రీకృతమై ఉంది. ఇది ట్రింకోమలీ(శ్రీ లంక )కి ఉత్తర ఈశాన్యముగా 420 కి.మీ, నాగపట్టణానికి ఉత్తర వాయవ్య దిశగా200 కి.మీ., పుదుచ్చేరికి తూర్పు ఈశాన్యముగా 120 కి.మీ. చెన్నైకి ఆగ్నేయంగా 110 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది పశ్చిమ దిశగా కదిలి, ,నవంబర్ 30 వ తేదీ మధ్యాహ్నం సమయంలో ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి దగ్గర , కారైకాల్, మహాబలిపురం తీరాల మధ్య, పుదుచ్చేరికి సమీపంలో , గంటకు 70-80 కి.మీ., గరిష్టం గా 90 కి .మీ ఈదురుగాలుల వేగం తో ఈ తుపాను తీరాన్ని దాటే అవకాశం ఉంది.

వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచన :

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం : ఈరోజు:-** తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అనేక చోట్ల కురిసే అవకాశము ఉంది భారీవర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశము ఉంది.

**రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ & రాయలసీమ :- ఈరోజు:-** తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశము చాలా ఉంది. భారీ నుండి అతి భారీ వర్షాల తో పాటు అత్యంత భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఈదురు గాలులు,గంటకు-50 -60 కి మీ వేగం,గరిష్టం గా 70 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది

**రేపు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఈదురు గాలులు,గంటకు-40 -50 కి మీ వేగం,గరిష్టం గా 60 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది.

**ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

### సీఎం రేవంత్ ప్రకటనపై...


## రైతుల్లో ఆసక్తి.!

**రైతు పండుగ బహిరంగ సభ..**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు. అమిస్తాపూర్ లో రైతు పండుగ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారు. అంతకుముందు అన్నదాతలతో కలిసి రైతు పండుగలో పాలుపంచుకోవడానికి.. ఉమ్మడి పాలమూరుకు వస్తున్నా అంటూ ట్వీట్‌లో వివరించారు రేవంత్‌రెడ్డి.. ఈ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేయనున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో జరుగుతున్న రైతు పండగ కార్యక్రమంలో పాల్గొన్నారు సీఎం రేవంత్. ముందుగా రైతు పండుగ సదస్సులో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం రేవంత్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# దేశంలో పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదే..

**(మొదటిపేజి తరువాయి)** రూ.18వేల కోట్లు ఇచ్చాం. పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇచ్చాం. పింఛను 3 నెలలకోసారి తీసుకునే సౌకర్యం కల్పించాం. లబ్ధిదారుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఇలా ఏర్పాటు చేశాం. ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నా. అనంతపురం జిల్లా అంటే నాకు ప్రత్యేక అభిమానం. రాయదుర్గం వెనుకబడిన ప్రాంతం. ఈ నియోజకవర్గం ఎడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం. రాయదుర్గం ప్రజల్లో వెలుగులు నింపే బాధ్యత తీసుకుంటాం. హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు చేశాం. రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టాం. ఇక్కడున్న నేమకల్లు ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత మాది. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని హామీ ఇచ్చా" అని చంద్రబాబు అన్నారు. "పింఛన్ల పంపిణీలో పైసా అవినీతి ఉండకూడదని గట్టిగా చెప్పా. కష్టపడి పనిచేసి సంపద పెంచుతాం.. పేదలకు పంచుతాం. పేదలకు అనేక రకాలుగా మేలు చేయాలని ఉంది.. సమస్యలు కూడా



ఉన్నాయి. పేద కుటుంబాల ఖర్చులు తగ్గించి.. ఆదాయం పెంచుతాం. రాష్ట్రంలో ఇప్పటికే 198 అన్న క్యాంటీన్లు ఉన్నాయి. ఇప్పటి వరకు 50లక్షల మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. సిలిండర్‌కు మీరు చెల్లించిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ చేస్తున్నాం. గత ఐదేళ్లు ఇసుక దొరక్క లక్షల మంది కూలీలు ఉపాధి కోల్పోయారు. ఉచిత ఇసుక విషయంలో ఎవరు అడ్డువచ్చినా ఊరుకోను. గతంలో నాసిరకం మద్యంతో విచ్చలవిడిగా దోచుకున్నారు. మేం వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం సరఫరా చేస్తున్నాం. మత్తుపదార్థాల నిర్మూలనకు 'ఈగల్' పేరుతో డేగకన్ను ఉంచాం. గంజాయి, డ్రగ్స్ విషయంలో కఠిన చర్యలు ఉంటాయి. ల్యాండ్, శాండ్, గంజాయి మాఫియా లేకుండా చేస్తాం. రేషన్ బియ్యం కొని విదేశాలకు అమ్ముతున్నారు. రేషన్ బియ్యం వ్యాపారులను వదిలిపెట్టం.. కఠినచర్యలు ఉంటాయి. ఎక్కడ చూసినా మాఫియా, దోపిడీ ఉంది.. అంతా ప్రక్షాళన చేస్తాం" అని సీఎం స్పష్టం చేశారు.

## ఒక్క ఫోన్ కాల్.. జీవితాల్లానే మారుస్తోంది..

### తేరుకునేలోపే ఖాతాల్లోని రూ. కోట్లు మాయమవుతున్నాయి!

**మీరు అతిపెద్ద మళ్లీ లాండ్రిన్ స్కామ్‌లో ఉన్నారు. అయా ఖాతాల నుంచి కొన్ని కోట్ల రూపాయల ట్రాన్సాక్షన్ జరిగింది. ఈ స్కామ్‌లో మీరే ప్రధాన నిందితులని, మేము చెప్పిన దాని ప్రకారం చెయ్యకపోతే అరెస్ట్ అవ్వక తప్పదు.. అంటూ అగంతకుల ఫోన్ కాల్స్..!**

దేశవ్యాప్తంగా సైబర్ క్రైమ్ మోసాలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ అనే కొత్త రకం మోసాలు మరింత ఎక్కువ అయ్యాయి. ఇందులో బాధితులు పెద్ద మొత్తంలో డబ్బులు కోల్పోయామని లబోదిబో మంటూ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయిస్తున్నారు.




దీంతో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. మీరు అతిపెద్ద మళ్లీ లాండ్రిన్ స్కామ్‌లో ఉన్నారు. అయా ఖాతాల నుంచి కొన్ని కోట్ల రూపాయల ట్రాన్సాక్షన్ జరిగింది. ఈ స్కామ్‌లో మీరే ప్రధాన నిందితులని, మేము చెప్పిన దాని ప్రకారం చెయ్యకపోతే అరెస్ట్ అవ్వక తప్పదు%ొ% మిమ్మల్ని ఆ దేవుడు కూడా రక్షించడు అంటూ అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి పెద్ద మొత్తంలో డబ్బులను కొల్లగొడుతున్నారు సైబర్ నేరస్తులు%ొ% ఈ రకంగా ఈ సంవత్సరం ఒక్క హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని 300 కోట్లకు పైగా రూపాయలను పోగొట్టుకున్నారు బాధితులు.

**అసలు డిజిటల్ అరెస్ట్ అంటే ఏమిటి..?**

ముందుగా మీకు పోలీస్ ఆఫీస్ ఫోటో డీపీతో ఉన్న ఒక కాల్ వస్తుంది. అనంతరం మీ పేరుతో ఒక డ్రగ్స్ పార్సెల్‌ను ముంబై పోలీస్ ఆఫీసర్లు పట్టుకున్నారు. వాటిలో డ్రగ్స్ తోపాటు విలువైన పాస్‌పోర్టులు ఉన్నాయంటూ భయభ్రాంతులకు గురిచేస్తారు. ఒకవేళ మీరు మేము కాదు అని చెప్పినా, మీరు మా సర్వేలెన్సులో ఉన్నారు. తప్పించుకోలేరు, ఇకమీద మీరు ఏమి చేయడానికి ఉండదు. మీ చుట్టుపక్కల మిమ్మల్ని అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారు అంటూ బాధితులను భయపడతారు. మీరు వెంటనే ముంబైకి రావాల్సి ఉంటుంది లేదా డిజిటల్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరు కావచ్చు అంటూ బాధితులను ఉక్కిరి బిక్కిరి చేస్తారు. అది నిజమే అని నమ్మిన బాధితులు వెంటనే వీడియో కాన్ఫరెన్స్‌తో అటెండ్ అవుతారు. కాన్ఫరెన్స్‌లో పోలీస్ యూనిఫామ్‌లో ఉన్న మరో వ్యక్తి డ్రగ్స్ పార్సెల్స్‌ను ఎక్కడికి తరలిస్తున్నారు. సుప్రీంకోర్టు వారెంట్ సహా మీ మీద అరెస్టుకు రంగం సిద్ధం చేసేందుకు అన్ని రకాల డాక్యుమెంట్స్ ను రెడీ చేసామని హెచ్చరిస్తారు. మీరు వీటి నుంచి తప్పించుకోవాలంటే కొంత డబ్బును తమకు పంపించాలని బెదిరిస్తారు. చేసేదేమీ లేక తమతమ అకౌంట్లలో ఉన్న డబ్బులు వారు అడిగినంత సొమ్మును పంపిస్తున్నారు బాధితులు. అంతేకాకుండా ఆ రూమ్‌లో నుంచి మీరు ఎక్కడికి వెళ్లడానికి వీల్లేదు అంటూ, ఈ సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదంటూ హెచ్చరిస్తారు. పొరపాటున బయటికి వెళ్లే ప్రయత్నం చేసినా, మీరు అరెస్ట్ అవ్వడానికి సిద్ధంగా ఉండండి అంటూ ముందస్తు వార్నింగ్ ని కూడా ఇస్తారు. దీంతో బాధితులు చేసేదేమీ లేక ఆ గదిలోనే డిజిటల్ అరెస్ట్ కు గురి అవుతారు. డబ్బంతా కోల్పోయాక తాము మోసపోయామని గ్రహించి చివరకు పోలీసులను ఆశ్రయిస్తున్నారు బాధితులు. ముఖ్యంగా ఇటీవల కాలంలో హైదరాబాద్ మహానగరంలో ఇలాంటి ఘటన వరుసగా వెలుగులోకి వస్తున్నాయి. రిటైర్డ్ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిస్, చార్టెడ్ అకౌంట్స్ ఈ ఫెడెక్స్ డిజిటల్ అరెస్టులో బాధితులు అని సైబర్ క్రైమ్ పోలీసలు తెలిపారు. ఒక్క హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లలో నెలకు 300కు పైగా కేసు నమోదు అవుతున్నాయని, ఈ సంవత్సరం రూ. 300 కోట్లకు పైగా డబ్బులు బాధితులు పోగొట్టుకున్నారని సైబర్ క్రైమ్ సీఐ ప్రసాద్ తెలిపారు. ఈ మధ్యకాలంలో నగరానికి చెందిన డాక్టర్‌కు కొరియర్ పేరుతో సైబర్ కేటుగాళ్లు కాల్ చేశారు. అనంతరం విచారణకు హాజరు కాకపోతే అరెస్టుకు రెడీగా ఉండండి అని బెదిరించారు. దీంతో చేసేదేమీలేక తమ దగ్గర మరో ఉపాయం ఉందని డిజిటల్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్‌లో హాజరైతే సరిపోతుందని సూచించారు. దీంతో బాధితురాలు సైబర్ క్రైమ్ నేరస్థులతో వీడియో గ్రాండ్ ఫ్రెండ్స్ లో మాట్లాడుతూ విడతల వారీగా దాదాపు కోటి అరవై లక్షల రూపాయలను సైబర్ నేరస్థుల ఖాతాల్లోకి ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆ తర్వాత డబ్బులు లేవని చెప్పి తప్పించుకోగలిగారు. అనంతరం తాను మోసపోయానని గ్రహించిన సదరు డాక్టర్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఈ విధంగా ఒక్కో బాధితుడు రూ. 25 లక్షలు నుంచి మొదలుకుంటే కొన్ని కోట్ల రూపాయల వరకు మోసపోయారని సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ వెల్లడించారు. 2023లో సుమారు ఒక్క హైదరాబాద్ కమీషనర్ పరిధిలో ఉన్న సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో 150 కోట్లకు పైగా బాధితులు డబ్బును కోల్పోతే ఈ సంవత్సరం సుమారుగా రూ. 300 కోట్లకు పైగా డబ్బులను పోగొట్టుకున్నారని పోలీసుల అంచనా వేస్తున్నారు. ఒకవైపు ఫెడెక్స్ మోసాలు, మరోవైపు మనీ లాండరింగ్ మోసాలు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బాధితులు ఎవరైనా అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్లు వచ్చి బెదిరిస్తే, వెంటనే 1930 కి కాల్ చేసి అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. తప్పు జరిగి నిర్ధారణ అయితే, అరెస్టు చేయాల్సిన సమయం వస్తే పోలీసులు స్వయంగా వచ్చి అరెస్టు చేస్తారంటున్నారు.

## మేడ్చల్‌లో భారీ అగ్నిప్రమాదం..

**కూలిపోయిన సీసీఐ పత్తి గోదాం**

**హైదరాబాద్:** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. పూడూరు గ్రామంలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి నిల్వ చేసిన గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పత్తి గోదాం కావడంతో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. గోదాం పరిసర ప్రాంతమంతా పెద్దఎత్తున పొగలు వ్యాపించాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు అదుపుచేసేందుకు ప్రయత్నిస్తున్నారు. భారీ ఎత్తున మంటలు చెలరేగడంతో గోదాం కుప్పకూలింది. మంటలు చెలరేగిన వెంటనే గమనించిన కార్మికులు వెంటనే బయటకు పరుగులు తీయడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. రూ.కోట్లలో నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనావేస్తున్నారు.

## రక్తపు వాంతులతో కుప్పకూలిన 9వ తరగతి విద్యార్థి..

**కొడుకు మృతిపై తల్లిదండ్రుల అనుమానం!**

**కాకతీయ హాస్టల్‌లో విద్యార్థి మృతిపై నిరసనగా..నిజామాబాద్‌లో ఆందోళనకు సిద్ధమయ్యాయి విద్యార్థి సంఘాలు. కాకతీయ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.**



నిజామాబాద్ నగరంలోని కాకతీయ స్కూల్‌లో గుడాల శివజశ్విత్ రెడ్డి(14) అనే తొమ్మిదో తరగతి విద్యార్థి శుక్రవారం(నవంబర్ 29) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. స్వల్ప అస్వస్థతకు గురైన శివజశ్విత్ రక్తపు వాంతులతో కుప్పకూలిపోయాడు. ఆసుపత్రికి తరలించేలోపే ప్రాణాలు కోల్పోయాడు. అయితే తల్లిదండ్రులకు అలస్యంగా సమాచారం ఇవ్వడంతో అనుమానం వ్యక్తమైంది. దీంతో తమ కుమారుడి మరణం సహజ మరణం కాదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు తల్లిదండ్రులు.తెలంగాణలో విద్యార్థుల కష్టాలపై ఇప్పటికే దుమారం చెలరేగుతోంది. ఈ నేపథ్యంలో నిజామాబాద్‌లో స్టూడెంట్ మృతి కలకలం రేపింది. నిజామాబాద్ కాకతీయ విద్యా సంస్థల హాస్టల్‌లో 9వ తరగతి విద్యార్థి జశ్వంత్ మృతిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తల్లిదండ్రులు, బంధువులు. యాజమాన్యం నిర్లక్ష్యంతోనే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయాడని, మూడ్రోజుల నుంచి జ్వరంతో బాధపడు తున్నా.. తమకు సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పల్లె సాక్షి
APTEL 2022 / 16169
pallesakshi2022@gmail.com



# టీజీపిఎస్సి కొత్త చైర్మన్‌గా బుర్రా వెంకటేశం



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా టీ సర్కార్ బుర్రా వెంకటేశం ను నియమించింది. 2024 డిసెంబర్ 2 వరకు టీజీపిస్సీ చైర్మన్ గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డికి కొనసాగుతున్నారు. డిసెంబర్ 2తో ఆయన పదవి గడువు ముగియనుంది. దీంతో తదనంతరం తెలంగాణ ప్రభుత్వం టీజీపిస్సీ చైర్మన్ బాధ్యతలను సీనియర్ ఐఏఎస్ బుర్రా వెంకటేశంకు అప్పగించనుంది. డిసెంబర్ 2న బుర్రా వెంకటేశం బాధత్యలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం బుర్రా వెంకటేశం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (బీఎస్జీ) చీఫ్ కమిషనర్ గా ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా బుర్రా వెంకటేశంను నియమించారు. ఈ క్రమంలోనే ఆయనకు బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఎఫ్ఏసీ బాధ్యతలు ఇచ్చారు. గతంలో ఆయన కాలేజీ విద్యాశాఖ కమిషనర్ గా, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్గా అడిషనల్ బాధ్యతలతో పాటు తెలంగాణ యూనివర్సిటీకి ఇన్చార్జ్ వీసీగా కూడా పని చేశారు. తర్వాత గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు

### జిల్లా కేంద్రంలో విజయవంతమైన ప్రభుత్వ

# విద్యాసంస్థల బంద్

**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (PDSU)**

**భద్రాద్రికొత్తగూడెం :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలో ఫుడ్ పాయిజన్ ఘటనలకు రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి నిరసిస్తూ ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల బందుకు PDSU-USFI-AISB రాష్ట్ర కార్యవర్గాలు పిలుపునివ్వటం జరిగింది. పిలుపులో భాగంగా ఈరోజు జిల్లా కేంద్రంలో PDSU అధ్వర్యంలో బంద్ విజయవంతం చేయటం జరిగిందనీ,ఈ సందర్భంగా PDSU రాష్ట్ర నాయకులు జే గణేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయాలుగా మారాయనీ,రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న సందర్భంగా ఆ సంబరాల ఏర్పాట్ల మీద ఉన్న శ్రద్ధ, పాలకులు,ప్రభుత్వ అధికారులకు విద్యారంగంపైన మాత్రం లేదనీ,ప్రజాప్రభుత్వం అని బాకాలూదుకునే రాష్ట్ర ప్రభుత్వం కనీసం విద్యారంగ పరిరక్షణకోసం విద్యాశాఖమంత్రిని కేటాయించలేకపోవడం విచారకరమనీ ఆయన అన్నారు.గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలనే నేటి రాష్ట్ర ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్నదనీ,పేద విద్యార్థులు ఉన్నత విద్య కోసం కుటుంబాలకు దూరంగా వసతిగృహాల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న వారికి పౌష్టికాహారం కావాలని సన్న బియ్యంతో భోజనం అందించాలనీ డిమాండ్ చేస్తుంటే, గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విషాహార సంఘటనలు విద్యార్థులను గురుకులాలలో భయభ్రాంతుల మధ్య జీవించేలా చేస్తున్నాయన్నారు.గురుకులాలు ఏర్పడిన నాటి నుండి నేటికీ అద్దె భవనాల్లో నిర్వహిస్తూ సరైన తరగతి గదులు,వసతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అవి చాలావన్నట్టు నేడు వరసగా విషాహారాలతో మానసిక ఇబ్బంది కూడా గురవుతున్నారనీ,అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో పక్కా భవనాలు లేక త్రాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస వసతులు కూడా లేని దౌర్భాగ్య స్థితిలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, విద్యార్థినిలు మానసిక ఇబ్బందిని కూడా ఎదుర్కొంటున్నారన్నారు.గురుకులాలలో ప్రభుత్వ పాఠశాలలో సరిపడా సిబ్బంది కూడా లేని స్థితి నేటి విద్యారంగం ఎదుర్కొంటుదనీ,రాష్ట్రంలో ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందనేందుకు ఇది ఉదాహరణగా నిలుస్తుందనీ ఆయన అన్నారు.తక్షణమే విద్యారంగానికి మంత్రిని కేటాయించాలనీ,విద్యారంగ సమస్యలపైన దృష్టిని కేంద్రీకరించాలనీ, విద్యారంగ సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరించాలనీ, లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బి సాగర్,జి అశోక్,అర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లందు విజయవంతమైన ప్రభుత్వ విద్యాసంస్థల బంద్**

**ఇల్లందు:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల బందులో భాగంగా ఈరోజు ఇల్లందు పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(%్రణూఖ%) అధ్వర్యంలో బంద్ విజయవంతం చేయటం జరిగిందనీ ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకుడు కామ్రేడ్ వివేక్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని పాలకులు ప్రభుత్వ అధికారులు విస్మరించారనీ,విద్యారంగం పట్ల కనీస బాధ్యత వహించడం లేదని,దీని మూలాన ప్రభుత్వ విద్యాలయాలు సమస్యలకు నిలయాలుగా మారాయనీ,విద్యాలయాల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయనీ,కనీస సౌకర్యాల లేమి నిత్యం వెంటాడుతుంటే విద్యార్థులు వారికి కావాల్సిన కనీ అవసరాలకోసం పోరాడాలా, నూతన విద్యావిధానం కోసం పోరాడాల అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గత కొద్దిరోజులుగా గురుకులాలలో ఫుడ్ పాయిజన్ మూలాన వివిధ జిల్లాలలో జిల్లాస్థాయి అధికారులు గురుకులాలను పర్యవేక్షిస్తున్నారనీ,ముందుచూపు లేక సరైన దృష్టి పెట్టక ఫుట్ పాయిజన్ సమస్యలు ఏర్పడుతున్నాయనీ,ఇప్పుడు హుటాహుటిన వెళ్లి గురుకులాలను సందర్శించడం వలన విద్యార్థులకు ఒరిగేదేమి లేదనీ ఆయన అన్నారు.విద్యారంగాన్ని గాలికి వదలేయడం వలననే మరణాలు ఫుడ్ పాయిజన్ లాంటి సంఘటనలు ఉత్పన్నమయ్యాయనీ ఆయమ అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్,సాయి,ప్రశాంతి,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురజాడ అప్పారావు వర్ధంతి

**బొబ్బిలి :** మహాకవి గురజాడ అప్పారావు వర్ధంతి కార్యక్రమం సేవా స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సాయి నిలయంలో జరిగింది.ఈ కార్యక్రమంలో బాల సాహిత్య



రచయిత ఎన్ వి ఆర్ సత్యనారాయణ మాస్టర్ పూలమాల వేసి నివాళులు తెలిపారు.గురజాడ తెలుగు సాహిత్యంకు చేసిన సేవలును గుర్తు చేసుకున్నారు.కన్యా శులకం నాటకం రచించిన పాత్రలు గిరీషము,రామప్ప పంతులు మధుర వాణి పాత్రలు ఎప్పటికి మరువలేరు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లంక వాసుదేవరావు, సాహిత్య అభిమానులు డి శేషగిరి,ఎన్ జ్యోత్స్న,పి కావ్య పాల్గొన్నారు.

### పులి దాడిలో మరణించిన మోర్లే లక్ష్మి కుటుంబానికి...

# రూ.10 లక్షల నష్టపరిహారం : మంత్రి కొండ సురేఖ

**కొమురం భీం జిల్లా :** ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్‌లోని ఈజ్గాంలో పులి దాడి ఘటనలో మరణిం చిన గన్నారం మండలం ఇస్ గాం గ్రామానికి చెందిన మోర్లే లక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం తరపున మంత్రి కొండా సురేఖ రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. పత్తి సేకరణకు వెళ్లిన లక్ష్మి పులి దాడిలో మరణించడం తనను ఎంతో వేదనకు గురి చేసిందని పేర్కొన్నారు. శాఖాపరంగా అటవీ శాఖ అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకున్నప్పటికీ ఈ దుర్ఘటన జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. నష్టపరిహారంతో పాటు వారి కుటుంబ అవసరాల మేరకు తగిన విధంగా సహాయ, సహకారాలను అందిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఇవాళ సిర్పూర్ (టి) మండలంలోని దుబ్బ గూడెంలో సురేష్ అనే రైతుపై మరో దాడి ఘటన జరగడంతో మంత్రి సురేఖ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్ జిల్లా డీఎఫ్ఓ నీరజ్ రైతు పరిస్థితిపై ఆరా తీశారు. ప్రాథమిక చికిత్స అనంతరం రైతు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల జిల్లా హాస్పిటల్‌కు సురేష్‌ను తరలిస్తున్నట్టు డీఎఫ్ఓ మంత్రికి వివరించారు. ప్రస్తుతం పులి కదలికలపై సమాచారాన్ని అడిగి తెలు సుకున్నారు.



మహారాష్ట్ర వైపు పులి కదలికలను గుర్తించినట్టుగా డీఎఫ్ఓ మంత్రికి తెలిపారు. ఇప్ప టికే పలుచోట్ల పశువులపై కూడా పులి దాడి ఘటన లు నమోదైన నేపథ్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి పీసీసీఎఫ్‌ను ఆదేశించారు. వ్యవసాయ పనులకు వెళ్లేవారు, పశువులను మేతకు తీసుకొని పోయేవారు జాగ్రత్తగా ఉండాలనీ, అటవీ శాఖ సూచనలను పాటించాలని మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు.

### ఈ గ్రామ ప్రజల సమస్య లు

# ఖాళీ కుర్చీలకే చెప్పుకోవాలా...?

**ఈ గ్రామానికి సెక్రటరీ లేరు... స్పెషల్ ఆఫీసర్ రారు... సమస్య లు ఎవరికి చెప్పాలి మహాప్రభో**

**విధి లైట్ లు లేక అంధకారం లోనే ఈ గ్రామం**

**నడిగూడెం :** గ్రామ ప్రజలకు ఏదైనా సమస్య వస్తే గ్రామ పంచాయతీ కార్యాలయం కు వెళ్ళి సమస్య లు చెప్పుకుంటే ఎన్నో రోజుల తరువాత ఆ సమస్య కు పరిష్కారం దొరికేది కాని ఇప్పుడు సమస్య లు చెప్పుకోవడానికి వెళ్ళితే వినేవాళ్ళు లేకపోవడం తో ఖాళీ కుర్చీలు తప్ప ఏ అధికారి కూడా కనిపించని పరిస్థితి మండలం లోని రామాపురం గ్రామం లో కనిపిస్తుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం సర్పంచ్ ల పదవి కాలం ముగిసిన తరువాత గ్రామాలలో స్పెషల్ అధికారి తో గ్రామ సెక్రటరీ గ్రామ పంచాయతీ లను నడిపించే వారు కాని ఈ గ్రామ పంచాయతీ సెక్రటరీ కళావతి కి ఉన్నత ఉద్యోగం రావడం తో సెక్రటరీ ఉద్యోగానికి రిజైన్ చేసి వెళ్లడంతో తెల్లబల్లి గ్రామ సెక్రటరీ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రవలిక కు ఈ గ్రామ పంచాయతీ సెక్రటరీ గా అదనపు బాధ్యతలు ఇవ్వడం ఈ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా తహసీల్దార్ ఉన్నా సమస్య చెప్పాలి అంటే అధికారులు ఈ గ్రామానికి ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు పోతున్నారో, అసలు వస్తున్నారా లేదో కూడా తెలియడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.. గ్రామం లోని ఎస్సి, బీసీ కాలనీ లో విధి లైట్ లు వెలగకపోవడం తో ఆ రెండు కాలనీ లు అంధకారం లోనే ఉండి పోవాల్సిన పరిస్థితి వచ్చింది ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామం లో డ్రైనేజ్ లు, విధులు చెత్త కుప్పలతో నిండిపోయి ఉంటున్నాయి. ఉన్నత అధికారులు స్పందించి ఈ గ్రామం లో సమస్య లకు చరమగీతం పాడలని, గ్రామానికి సెక్రటరీ ని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.



### జిల్లా ఇంచార్జ్ మంత్రి సమీక్ష సమావేశంలో పాల్గొన్న

# ఎమ్మెల్యే బేబీనాయన

**బొబ్బిలి :** విజయనగరం జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన)ఈ సమావేశం లో పాల్గొని, బొబ్బిలి నియో జక వర్గ సమస్యలను గురించి మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా నియోజకవర్గంలో ఉన్న రహదారుల దుస్థితిని గురించి ప్రస్తావించి,అందుకు కారణాలను వివరించారు. అంతర్రాష్ట్ర రహదారిపై ఉన్న పారాది వంతెన కుంగిన కారణంగా భారీ వాహనాల రాకపోకలను బొబ్బిలి పట్టణం ద్వారా తెర్లాం, బాడంగి మీదుగా మళ్లించవలసి వచ్చిందని,అందువలన నియోజకవర్గంలో రోడ్లన్నీ పాడయ్యాయని తెలిపారు.పారాది వంతెన నిర్మాణం వచ్చే సంవత్సరం వర్షాకాలంలోగా పూర్తిచేసేలా సహకరించాలని, లేనియెడల దారి మళ్లించిన భారీవాహనాలు కారణంగా బొబ్బిలి పట్టణం,తెర్లాం, బాడంగి,బొబ్బిలి మండలాల రోడ్లు పూర్తిగా దెబ్బతిని వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని తెలిపారు.బొబ్బిలి ఏపీఐఐసీ లో ఉన్న గ్రోత్ సెంటర్లో పరిశ్రమలకు గల అవకాశాలను గురించి ఎమ్మెల్యే తెలుపగా,దానిపై సమీక్ష నిర్వహించి మరిన్ని పరిశ్రమలు వచ్చేలా చూసి, యువతకు ఉపాధి కల్పించేలా చూస్తామని అన్నారు.అలాగే,విద్యుత్ శాఖలో సిబ్బంది కొరతను గురించి మంత్రి దృష్టికి తీసుకువెళ్లి,వీలైనంత త్వరగా సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మంత్రి సానుకూలంగా స్పందించి,బొబ్బిలి నియోజకవర్గం సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు



### రాజ్యాంగ విలువలకు

# పాతర వేస్తున్న బిజెపి

**కాంగ్రెస్ రైతాంగానికి ఇచ్చిన హామీ అమలు చేసినప్పుడే రైతులకు పండుగ**

**మూసి ప్రక్షాళన పేరుతో కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం కలిగిస్తున్న రేవంత్ ప్రభుత్వం**

**దేశంలో మైనార్టీలకు, దళితులకు,మహిళలకు రక్షణ కరువైంది**


**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు**

**సూర్యాపేట :** రాజ్యాంగ విలువలకు మోడీ ప్రభుత్వం పాతర వేస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోనిసుమంగళి ఫంక్షన్ హాల్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, సైదులు,ఏకలక్ష్మి,జ్యోతి అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన సిపిఎం జిల్లా మహాసభలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మరోపక్క అంబేద్కర్ ను, రాజ్యాంగాన్ని పొగుడుతున్నారని అన్నారు. రాజ్యాంగం లోని మూల సూత్రాలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయంవంటి వాటిని తుంగలో తొక్కుతుందని అన్నారు. మరోపక్క రాష్ట్రాల హక్కులను కాలరాస్తు ఒకే దేశం,ఒకే పన్ను,ఒకే మతం,ఒకే ఎన్నిక అంటూ రాజ్యాంగ విలువలను సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో రాజ్యాంగాన్ని అమలు చేయకుండా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలనుఅమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పండుగ అని అంటున్నారని రైతులకు ఇచ్చిన హామీలు అమలు జరిగినప్పుడేరైతులకు పండుగ అన్నారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు.మూసి మురికిలేకుండా చేయాలన్నారు.మూసి సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూల్చడం సరికాదన్నారు. పేదలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు.బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేయడంలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ ముందుకురావడం లేదన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ సాయుధ పోరాట వారసుల వారసత్వాన్ని ముందుకు తీసుకపోవలసిన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి,సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,సిపిఎం సీనియర్ నాయకులు వెంకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.




# డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్య ను సత్కరించిన ఎమ్మెల్యే కృష్ణారావు


**కూకట్‌పల్లి :** కూకట్ పల్లి డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన కృష్ణయ్య నేడు పదవి విరమణ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శాలువాతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. కూకట్ పల్లి సర్కిల్ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడే తీర్చే విధంగా పనిచేశారని ఎమ్మెల్యే అన్నారు. ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ మాజీ కార్పొరేటర్లు బాబురావు, తూము శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సింగరేణి డిపార్ట్మెంట్ అధికారులకు వినతిపత్రం అందజేసిన టియుసిఐ**

**ఇల్లందు :** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ)అనుబంధ సంస్థ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు జేకె సివిల్ ఈ ఈ వెంకటేశ్వర్లు స్టోర్ ఇంజనీర్ నాగేశ్వరరావు జిఎం ఆఫీస్ ఇన్చార్జి ఎస్ఓటోజియం, డి రామస్వామిలకు కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ కార్మికుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టాలనీ వారికి కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు అమలు చేయాలనీ,అనేక ఆందోళనలు చేసినప్పటికీ సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడంలేదని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్లో జరిగే అసెంబ్లీ సమావేశాలలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలనీ, కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధమైన లీవులు జాతీయ పండుగ,మస్టర్లతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు సింగరేణిలో పెనాల్టీలను రద్దు చేయాలన్నారు.సింగరేణిలో తొలితరం కాంట్రాక్టు కార్మికులకూ కనీస వేతనాలకు నోచుకుని కోల్,ట్రాన్స్‌పోర్ట్, వేబ్రిడ్జి లోడింగ్,అన్లోడింగ్,నర్సరీ,శాండ్ బంకర్,తదితర డిపార్ట్మెంట్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ తదితర చట్టబద్ధహక్కులు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు,పి ఎస్ సి డబ్ల్యూయు ఇల్లందు బ్రాంచ్ కమిటీ నాయకులు భూక్య రాజేష్,ఉట్ల రాజేష్,శ్రీను, రాజేశ్వరి, విజయ,సైదా మహేష్,సీతారాములు,చారి,మల్లిక,ప్రణయ్, మంజు, ఫాతిమా,సుభద్ర,మాధవి, తదితరులు పాల్గొన్నారు.



పల్లె సాక్షి

pallesakshi2022@gmail.com

ఆదివారం 01 డిసెంబర్, 2024

## అమ్రిత సాయి విద్యార్థులకు...
# కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాం

**కంచికచర్ల :** అమ్రిత సాయి కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి అకడమిక్ ప్రోగ్రాం తో పాటు స్కిల్ ఓరియెంటెడ్ కోర్సు లో భాగంగా, విద్యార్థులకు కేంబ్రిడ్జి ఇంగ్లీష్




ఎంపవర్ ప్రోగ్రాం ను ప్రారంభించామని, కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ కె.రామ మోహన్ రావు తెలియ చేసారు. ఎన్టీఆర్ జిల్లా, కంచి కచర్ల మండలం, పరిటాల గ్రామ పరిధిలో గల, అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.రామ మోహన్ రావు మాట్లాడుతూ..,అకడమిక్ ఎబిలిటీ, ఆంగ్ల సమాచార నైపుణ్యం, బాషా నైపుణ్యం,నూతన ఉద్యోగావకాశాలు,విదేశీ విద్య,ఉద్యోగం మరియు ఇండస్ట్రీ అవసరాలను దృష్టి లో ఉంచుకొని, అమ్రిత సాయి కళాశాల ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జి యూనివర్సిటీ తో అనుసంధానం చేసుకొని, కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాం (బి వన్ ప్లస్ లెవెల్) మరియు లింగ్వ స్కిల్స్ అనే నూతన కోర్సులను ప్రవేశపెట్టినందుకు గర్విస్తున్నామని,తెలియ చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా కేంబ్రిడ్జి యూనివర్సిటీ అసెస్మెంట్ అండ్ ప్రెస్ మెంబర్ పి. మల్లిఖార్జున నాయుడు విచ్చేసి, విద్యార్థులకు ఈ ప్రోగ్రాం యొక్క ప్రాముఖ్యతను,దీనిని అవలంబించే పద్ధతిని, పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు.ప్రిన్సిపాల్ ఎం.శశిధర్ మాట్లాడుతూ.., ఈ కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాం ను పూర్తి చేసి సర్టిఫికేషన్ పొందినట్లైతే ఐ ఈ ఎల్ టి ఎస్, టి ఓ ఈ ఎఫ్ ఎల్, జి ఆర్ ఈ, తో సంబంధం లేకుండా కొన్ని దేశాలలో ఉన్నత విద్య కు,ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలియ చేసారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బాషా నైపుణాన్ని మెరుగుపరచుకోవాలని కోరారు.బి.టెక్ ప్రదమ సంవత్సరం నుంచే ఈ ప్రోగ్రాం ను ప్రారంభించటం పట్ల హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో అకడమిక్ డైరెక్టర్ పి. చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ ఎం.శ్రీదేవి మరియు అన్ని విభాగాల అధిపతులు, కళాశాల కేంబ్రిడ్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ హేమ కృష్ణ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

## కేసుల విచారణలో జాప్యం వహిస్తే
# సహించేది లేదు

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు**

**ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్**

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి**

**నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్**

**కోమరంభీం :** ఈ రోజు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ గారు జిల్లా పోలీస్ కార్యాలయంలో నందు గల కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర



సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో భాగంగా జిల్లాలో పెండింగ్లో ఉన్న పలు కేసుల గురించి ఉన్నతాధికారులను అడిగి తెలుసుకుని వాటి వీలైనంత తొందరగా పరిష్కరించాలని పోలీస్ అధికారులకు తెలియజేశారు అదేవిధంగా సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి,పీడీఎస్ బియ్యం అక్రమరవాణా,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు సత్వరమే స్పందించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఆర్ ప్రభాకర్ రావు, డీఎస్పీలు కరుణాకర్, రామానుజం, కాజా మహిముద్దీన్, మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళకు అభినందనలు తెలిపిన
# కాలేరు, అచ్యుతాపురం నాయకులు

**మండపేట :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం, కాలేరు, అచ్యుతాపురం గ్రామాల జనసేన, టీడీపీ నాయకులు శనివారం మండపేట తెలుగుదేశం పార్టీ



కార్యాలయంలో అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే వేగుళ్ళ ను దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ప్రసాద్, చంద్రు రామకృష్ణ చౌదరి, కాలేరు గ్రామ సర్పంచ్ దాయం కావేరి శేఖర్, మేకా మెహర్ బాబ, చంద్రు గణేష్, ముత్యాల సూర్యనారాయణ, వల్లూరి వీరన్న చౌదరి, పిచ్చుకుల ప్రకాష్, గుణ్ణం రాజేష్, వల్లూరి నీలకంఠం, పెయ్యల యాకోబు, పలివెల వీర్రాజు, కుడుపూడి నారాయణరావు, కుడిపూడి సూరిబాబు, నీలం రాజు, ములపర్తి సురేష్, పలివెల లాజరు, యార్లగడ్డ అశోక్, బత్తిన రాజు, బూర ప్రసన్న కుమార్, కోట విజయ్ కుమార్, పలివెల సత్యనారాయణ, మెరిపె రాజేష్, పలివెల మోహన్, పలివెల సంసాన్, తాతపూడి వీర్రాజు, వల్లూరి ప్రసాద్ చౌదరి, గుణ్ణం వీరవెంకట సత్యనారాయణ, తదితర్లు పాల్గొన్నారు.

# ఆటోలో ప్రయాణం పేషంట్ లా నటించి ఆపై పర్సు దొంగతనం

**మండపేట :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట – ఏడిద ఆటో ప్రయాణం లో దొంగతనం. ఒక రోజులోనే నిందితులను పట్టుకున్న రూరల్ సీఐ దొరరాజు. ఆటో లో పేషంట్ లా నటించి ఆపై పది వేల రూపాయలు దోచేసిన ఘటన మండపేట మండలం ఏడిద లో చోటు చేసుకుంది. అయితే రోజు వ్యవధిలోనే పోలీసు లు నేరస్తులను పట్టుకుని కోర్టుకు తరలించారు. ఈ కేసు విషయమై మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు తెలిపిన వివరాలు ప్రకారం కరప మండలం వాకాడ గ్రామానికి చెందిన కొమ్మి మణిరత్నం తన బంధువులతో కలిసి పుష్పవతి ఫంక్షన్ కు మురమండబయలుదేరింది. మండపేట వరకు వచ్చిన అనంతరం కలువపువ్వు సెంటర్ లో ఆటో ఎక్కి మురమండ



వెళుతుండగా హైస్కూల్ వద్దకు వచ్చేసరికి అక్కడ గోకవరం డ్రైవర్స్ కాలనీకి చెందిన అంబటి జ్యోతి, తొండ శాంతి అనే స్నేహితులు తోటి ప్రయాణీకుల్లా ఆటో ఎక్కారు. వీరిలో జ్యోతి పక్కా ప్రణాళిక ప్రకారం నీరసంగా వున్నట్టు నటించి బెబి సీటు నుండి పెద్ద షీట్ లోకి మారింది. అనంతరం అక్కడ పక్కన కూర్చున్న మణిరత్నం బుజంపై కొద్దిగా వాలింది. అలా వెళుతూ మణిరత్నం పర్సు జిప్ తీసి అందులో వున్న పది వేల రూపాయలను దొంగిలించింది. ఆపై ఏడిదలో వారిద్దరూ దిగిపోయారు. కాగా కొంత దూరం ముందుకు వెళ్ళిన తరువాత ఆటో డ్రైవర్ వారి వ్యవహార శైలి పై అనుమానం వ్యక్తం చేశాడు. దీంతో మణిరత్నం బ్యాగ్ పరిశీలించుకోగా అందులో వుండాల్సిన 10 వేల రూపాయల కట్ట కనిపించకుండా పోయింది. దీంతో వెంటనే వారు మండపేట రూరల్ సీఐ దొర రాజు ను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి చాకచక్యంగా వ్యవహరించి దొంగతనం జరిగిన తరువాతి రోజునే నిందితులను అదుపు లోకి తీసుకున్నారు. ఆపైకోర్టుకు తరలించగా న్యాయస్థానం వారికి 14 రోజుల రిమాండ్ విధించింది. అపరిచితుల పట్ల అప్రమత్తంగా వుండాలి ప్రయాణాలు చేసేటప్పుడు తోటి అపరిచిత ప్రయాణీకుల పట్ల అప్రమత్తంగా వుండాలని సీఐ దొర రాజు ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. దొంగలు తోటి ప్రయాణికుల్లా నటిస్తూ ఏ మాత్రం ఏమరుపాటుగా వున్నా విలువైన వస్తువులను అపహరించుకుపోతారన్నారు. అలాగే ముఖ్యంగా రద్దీ ప్రదేశాలు, పబ్లిక్ ప్రదేశాల్లో చేరి ప్రజల నగదు వస్తువులను , సెల్ ఫోన్స్ దోచుకుంటారన్నారు. అపరిచిత వ్యక్తులు పట్ల ప్రజలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసు లకు సమాచారం అందించాలని కోరారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళ ను సత్కరించిన
# ఎస్.సి (మాల) సోదరులు

**మండపేట :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ గా నియమితులైన



సందర్భంగా మండపేట నియోజకవర్గ ఎస్.సి (మాల) సోదరులు శనివారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేగుళ్ళ ను కలసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేగుళ్ళను దుశ్శాలువాతో, పూల కిరీటంతో సత్కరించి, డా?బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి సరాకుల అబ్బులు, కపిలేశ్వరపురం సర్పంచ్ శాకా శ్రీను, వాకతిప్ప ఎంపిటిసి కుంచె ప్రసన్న కుమార్, నియోజకవర్గ ఎస్.సి సెల్ ఉపాధ్యక్షులు ఈలేటి పెద్ద, మండపేట పట్టణ ఎస్.సి సెల్ అధ్యక్షులు జక్కల నరేంద్రకుమార్, చెల్లూరు మాజీ సర్పంచ్ మోరంపూడి రాజ్ కుమార్, పెయ్యల యాకోబు, గండి చంద్రశేఖర్, మత్తాల మధుసూధనరావు, నెల్లి రాము, దాయం శేఖర్, దాసి ఈశ్వరరావు, దండంగి పైసా దాసు, పలివెల లాజరు, పిట్టా రాజుబాబు, బడుగు రత్నం రాజు, జనిపల్లి సురేష్, బెందల వెంకన్న, బుంగ వినోద్, సబ్బితి అనిల్, కొవ్వాడ అప్పన్నబాబు, నూకతట్టు కిషోర్, కప్పల శ్రీను, మరియు నియోజకవర్గ మాల సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం భవన నిర్మాణాన్ని శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణరావు

**కూకట్పల్లి :** బాలానగర్ డివిజన్ లోని ఇంద్ర నగర్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ముదిరాజ్ సంఘం భవన నిర్మాణాన్ని శనివారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శంకుస్థాపనలు



చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ డివిజన్లో ముదిరాజ్ సంఘ సభ్యులందరూ కలిసికట్టుగా భవన నిర్మాణం చేపట్టుకోవడం ఆనందంగా ఉందని సంఘ సభ్యులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూసాపేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ బాలనగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బాలస్వామి, జనరల్ సెక్రెటరీ రాఘవేంద్ర, కోశాధికారి యు.స్వామి, సలహాదారులు బంగారయ్య, పిట్ల రాజు, రాజులు, స్వాతి ముదిరాజ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ప్రాణాలకు ముప్పు..?



**అమరావతి :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కేంద్ర నిఘా వర్గాలు పవన్ను హెచ్చరించినట్లు సమాచారం. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి ప్రధాన కారకుడైన పవన్ను కొందరు టార్గెట్ చేసినట్లు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఏ మూల నుంచి అయినా.. ఏ క్షణం అయినా ఆయన ప్రాణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించినట్లు తెలుస్తోంది..

# చదువు తో పాటు క్రీడలు ముఖ్యం

**మండల విద్యా శాఖ అధికారి శివ రామ ప్రసాద్**

**"అట్టహాసంగా ప్రారంభమైన 68 వ రాష్ట్ర స్థాయి యస్.జి.యఫ్ అండర్ -14 టేబుల్ టెన్నిస్ బాల బాలికల క్రీడలు.**

**నంద్యాల :** పాఠశాల విద్యా శాఖ కమిషనర్ విజయ రామ రాజు ఐఏఎస్ ఉత్తర్వులు మేరకు రాష్ట్ర ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ భాను మూర్తి రాజు సూచనలతో,నంద్యాల జిల్లా విద్యాశాఖ



అధికారి జనార్దన్ రెడ్డి నిరంతర పర్యవేక్షణలో 68 వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్– 14 బాల బాలికల టేబుల్ టెన్నిస్ క్రీడలు నంద్యాల పట్టణంలో ని స్థానిక పద్మావతి నగర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియం లో ఈ రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల మండల విద్యాశాఖ అధికారి శివ రామ ప్రసాద్ హాజరై లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమము నంద్యాల జిల్లా అండర్ 14/17 పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వాహక కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్రీడాకారులు క్రమ శిక్షణ కలిగి ఉండాలని, చదువు క్రీడలు రెండు కళ్ల లాంటింటివి అని, గెలుపోటములు సమానంగా స్వీకరించాలని కోరారు .ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర అండర్– 14 టేబుల్ టెన్నిస్ పరిశీలకులు దుర్గా ప్రసాద్, ఆంధ్ర ప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గౌరవాధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్ హాజరయ్యారు. 13 జిల్లాల నుండి సుమారు 150 మంది క్రీడాకారులు 50 మంది క్రీడాధికారులు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలనీ,చక్కని క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని కోరారు. అనంతరం నంద్యాల జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో, ముఖ్య అతిథులు శివ రామ ప్రసాద్ గారిని వ్యాయామ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.పీ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.పీ రెడ్డి ,నంద్యాల జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగేంద్ర, నాగరాజు , టోర్నమెంట్ టెక్నికల్ అడ్వైజర్ విశ్వనాథ్, క్రిష్ణా జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ టేబుల్ టెన్నిస్ కోచ్ ముంతాజ్, కవి సాహితీవేత్త శివరామిరెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు క్రిష్ణయ్య ,వెంకటేశ్వర్లు, రాంబాబు ,భరత్ రెడ్డి,రాజేష్,ఓబులేసు, రాజశేఖర్,సురేష్ నాయుడు,సాల్మన్, దాసు,దేవేంద్ర, షేక్ షావలి, ముస్తహీర్, చంద్రావతి,కవిత,భారతి, రాణి , హామీద, రేణుక,శివమ్మ, శశి కళ,మరియు వివిధ జిల్లాల కోచులు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయాలి

## మున్సిపల్ చైర్మన్ను డిమాండ్ చేసిన వార్డు కౌన్సిలర్లు

**బొబ్బిలి :** అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయాలని మున్సిపల్ చైర్మన్ ను వార్డు కౌన్సిలర్లు అందరూ డిమాండ్ చేశారు.మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణరావు అధ్యక్షతన,మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మరియు అత్యవసర సమావేశం జరిగాయి.మున్సిపల్ అజెండాను మున్సిపల్ ఆర్ఐ సురేష్ బాబు చదివి వినిపించారు.మొత్తం 23 అంశాలపై చర్చ జరిగింది.అన్ని అంశాలపై చర్చించిన అనంతరం సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.జీరో హవర్లో సభ్యుల మధ్య బొబ్బిలి అభివృద్ధి గురించి చర్చ జరిగింది.ముందుగా 8వ వార్డు కౌన్సిలర్ రాంబార్కి శరత్ మాట్లాడుతూ,గతంలో నలభై లక్షలు పైబడి కాంప్లెక్స్ నుండి దాడితల్లి కోవెల వరకు బైపాస్ రోడ్డును అభివృద్ధి చేశారని,మరలా ఇప్పుడు లక్షల కొలది డబ్బులు ఖర్చు పెట్టి,రిపేర్ చేస్తామంటూ అధికారులు బడ్జెట్లో కేటాయించడానికి గురించి ప్రశ్నించారు.గతంలో పెట్టిన ఖర్చు గురించి వివరాలు కావాలని అధికారులను అడిగారు.ఈ విషయంపై డిఈ కిరణ్ కుమార్ మాట్లాడుతూ,తప్పకుండా వాటి వివరాలు ఇస్తామని తెలియజేశారు.ఎక్కడైతే రోడ్డు గుంతలు పడిందో ఆ ప్రాంతాలలో కాంక్రీట్ వేసి పెర్మనెంట్గా గోతులు కప్పుతామని తెలియజేశారు.మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాస్ కూడా కొన్ని సమస్యల గురించి అధికారులను ప్రశ్నించారు.



మున్సిపల్ వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ మాట్లాడుతూ, ఇందిరమ్మ కాలనీకి వెళ్లే దారి మొత్తం చీకటిమయంగా ఉంటుందని,రోడ్లు కూడా చాలా అధ్వానంగా ఉన్నాయని తెలియజేశారు.ఆ వార్డుకు కౌన్సిలర్ లేనందున ఆ విషయాన్ని చైర్మన్ దృష్టికి తీసుకు వస్తున్నట్లు,యుద్ధ ప్రాతిపదికన అక్కడికి వెళ్లే త్రోవలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయంపై దృష్టి పెట్టాలని చైర్మన్,అధికారులును ఆదేశించారు.వైస్ చైర్మన్ గొలగాన రమాదేవి మాట్లాడుతూ,వ్యాపారాలు మొత్తం రోడ్లపైకి వచ్చి అనేక వ్యాపారాలు చేస్తున్నారని,మున్సిపల్ స్థలాలను ఆక్రమణ చేసి, అద్దెలకిచ్చుకుంటూ ట్రాఫిక్ కు ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.వెంటనే పోలీసువారి సహకారంతో బొబ్బిలిలో ఉన్న ఆక్రమణ తొలగించాలని సూచించారు.తప్పకుండా ఈ విషయంపై దృష్టి పెడతామని చైర్మన్ సమాధానం ఇచ్చారు.మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి కూడా మాట్లాడుతూ,సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.ఒకటో వార్డు కౌన్సిలర్ చోదుగంజి రమేష్ నాయుడు మాట్లాడుతూ,మున్సిపల్ ఆదాయాన్ని పెంచే విధంగా మున్సిపల్ యంత్రాంగం పనిచేయాలని సూచించారు.అన్ని ముని సి పల్ షాపింగ్ కాంప్లెక్స్ లను అభివృద్ధి చేసి,వాటిని అద్దెలకు ఇవ్వాలని మున్సిపల్ యంత్రాంగానికి సూచించారు.మీ హయాంలో మూడున్నర సంవత్సరాలు తెలుగుదేశం వార్డులు అభివృద్ధి చెందలేదని, 8 వ వార్డు కౌన్సిలర్ రాంబార్కి శరత్ ఆరోపించగా,అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని,24 వ వార్డు కౌన్సిలర్ ఇంటి గోవింద్ అన్నారు.రాజకీయం పక్కనపెట్టి,అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేద్దామని,కౌన్సిలర్లు అందరూ నిర్ణయించుకున్నారు. ఐదవ వార్డ్ లో ఉన్నటువంటి సమస్యల గురించి ఆ వార్డు కౌన్సిలర్ వెలగాడు హైమావతి చైర్మన్ దృష్టిలోకి తీసుకొచ్చారు.వాటిని తప్పకుండా పరిష్కరిస్తామని చైర్మన్ తెలియజేశారు.చివర్లో అభివృద్ధిపై కౌన్సిలర్స్ మధ్య కొద్దిసేపు వాదనలు జరిగాయి,సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పారు.సభ్యులు అడిగిన అన్ని సమస్యలను నోట్ చేసుకొని,వాటిని పరిష్కరించాలని చైర్మన్ అధికారులకు ఆదేశిస్తూ సభను ముగించారు.ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

# ప్రతి పల్లెలో పెన్షన్ పండగ ...ఒకరోజు ముందే పింఛన్ల

**మండలంలోని పెన్షన్ ద్వారా అవ్వ తాత కళ్ళల్లో ఆనందం ...నాయకులు చేతి మీదుగా పెన్షన్ పంపిణీ**

**పెద్దకడబూరు,నవంబర్ 30, టుడే పల్లెసాక్షి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకరోజు ముందే పింఛన్ల పండుగ వచ్చిందని తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దకడబూరు మండలంలోని టిడిపి ఇన్చార్జి అయినటువంటి ఎన్ రాఘవేందర్ రెడ్డి,టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి,మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న ఆధ్వర్యంలో పెద్దకడబూరు, చిన్న తుంబలం,బసలదొడ్డి, చిన్నకడబూరు, కమ్మదహాళ్, ప్రతి పల్లెల్లో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను నెల దాటకముందే అమ్మ తాత కళ్ళల్లో ఆనందం చూడాలని ఉద్దేశ్యముతో అవ్వ తాతకు పెన్షన్ అందించడం జరిగిందని తెలిపారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజా సంక్షేమంలో రాజీ పడకుండా ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందే నవంబర్ 30న పింఛన్ల పంపిణీ చేపట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని టీడీపీ నాయకులు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ పల్లెల్లో ఉదయం నుండి పెన్షన్ పంపిణీ చేపట్టడం జరిగిందని ప్రతి గ్రామంలోనే అవ్వ తాత కళ్ళల్లో ఆనందం చూస్తుంటే మన కూటమి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి గుండెల్లో ఉన్నట్టు తెలుస్తుందని గ్రామ టీడీపీ నాయకులు పెన్షన్ కార్యక్రమంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్–ఎస్ఎల్ నాయకులు కోడిగుడ్ల ఏసేపు,టౌన్ ప్రెసిడెంట్ మల్లి కార్జున, ఎంజి నరసన్న, తలారి అంజి,బొగ్గుల నరసన్న, చిన్న తుంబలం వీరేష్ గౌడ్,మాలశివ, చిన్నకడబూరు గౌళ్ళ హనుమంత్ రెడ్డి,కలగట్ల లక్ష్మన్న,కళ్ళు లక్ష్మన్న,కోడిగుడ్ల లక్ష్మన్న,కళ్ళు హనుమయ్య, స్కూల్ కమిటీ చైర్మన్ కంపాటి లక్ష్మన్న,కంపాడు మునెప్ప, మల్దకల్,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సుధాకర్,సందీప్, వివిధ గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.








# ప్రభుత్వం మారినా... ఫోటోలు మారలేదు...

**పట్టించుకోని సంబంధిత అధికారులు....**

**హొళగుంద, నవంబర్ 30, పల్లె సాక్షి** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలలు గడుస్తున్న స్థానిక రేషన్ పంపిణీ వాహనంపై మాత్రం గత ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోతో ఉన్న స్టిక్కర్ ఉండడంతో స్థానిక నేతలు ఇంకా రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వమే ఉందా అన్న అనుమానాన్ని వ్యక్తపరుస్తున్నారు. ప్రభుత్వం మారి 4 నెలలు గడిస్తున్న స్థానిక వాహనంపై మాత్రం ఇంకా జగన్ ఫోటోను తొలగించక మాజీ ముఖ్యమంత్రి జపం చేయడం ఎంతవరకు సమంజసము అని కూటమి నాయకులు మండిపడుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో పనిచేస్తూ.. గత ప్రభుత్వం ముఖ్యమంత్రిని ఇంకా ఎండియు వాహనంపై ఉంచుకోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో పనిచేస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చే జీతాన్ని తీసుకుంటూ, గత ముఖ్యమంత్రి పై ఉన్న ప్రేమను మరువలేక ఇలా బాహాటంగా ఆటో పై ఉన్న స్టిక్కర్ ను తీయలేదా, లేదా నిజంగానే ఆయనకు గత ముఖ్యమంత్రి జగన్ పై ప్రేమ ఉందో తెలియడం లేదని స్థానిక నేతలు, కూటమి నాయకులు అంటున్నారు.ఇప్పటికైనా సదరు ఎండియు వాహనం పై ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ ఫోటో తొలగించాలని నాయకులు అంటున్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం గెలిచి నాలుగు నెలలు కావస్తున్న ప్రభుత్వ అధికారులు ఇలాంటి వాటిని పట్టించుకోకపోవడంపై కూడా అనేక అనుమానాలకు తావిస్తోందని, ఇప్పటికైనా సదరు అధికారులు స్పందించి ఆ ఎండియు వాహనంపై ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోతో ఉన్న స్టిక్కర్ను తీసివేసేలా చర్యలు చేపట్టాలని స్థానిక నేతలు కోరుతున్నారు.



# ఈ గ్రామ ప్రజల సమస్య లు ఖాళీ కుర్చీలకే చెప్పుకోవాలా...?

**ఈ గ్రామానికి సెక్రటరీ లేరు... స్పెషల్ ఆఫీసర్ రారు... సమస్య లు ఎవరికి చెప్పాలి మహాప్రభో**

**విధి లైట్ లు లేక అంధకారం లోనే ఈ గ్రామం**

**నడిగూడెం :** గ్రామ ప్రజలకు ఏదైనా సమస్య వస్తే గ్రామ పంచాయతీ కార్యాలయం కు వెళ్ళి సమస్య లు చెప్పుకుంటే ఎన్నో రోజుల తరువాత ఆ సమస్య కు పరిష్కారం దొరికేది కాని ఇప్పుడు సమస్య లు చెప్పుకోవడానికి వెళ్ళితే వినేవాళ్ళు లేకపోవడం తో ఖాళీ కుర్చీలు తప్ప ఏ అధికారి కూడా కనిపించని పరిస్థితి మండలం లోని రామాపురం గ్రామం లో కనిపిస్తుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం సర్పంచ్ ల పదవి కాలం ముగిసిన తరువాత గ్రామాలలో స్పెషల్ అధికారి తో గ్రామ సెక్రటరీ గ్రామ పంచాయతీ లను నడిపించే వారు కాని ఈ గ్రామ పంచాయతీ సెక్రటరీ కళావతి కి ఉన్నత ఉద్యోగం రావడం తో సెక్రటరీ ఉద్యోగానికి రిజైన్ చేసి వెళ్లడంతో తెల్లబల్లి గ్రామ సెక్రటరీ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రవళిక కు ఈ గ్రామ పంచాయతీ సెక్రటరీ గా అదనపు బాధ్యతలు ఇవ్వడం ఈ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా తహసీల్దార్ ఉన్నా సమస్య చెప్పాలి అంటే అధికారులు ఈ గ్రామానికి ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు పోతున్నారో, అసలు వస్తున్నారా లేదో కూడా తెలియడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.. గ్రామం లోని ఎస్సి, బీసీ కాలనీ లో విధి లైట్ లు వెలగకపోవడం తో ఆ రెండు కాలనీ లు అంధకారం లోనే ఉండి పోవాల్సిన పరిస్థితి వచ్చింది ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామం లో డ్రైనేజ్ లు, విధులు చెత్త కుప్పలతో నిండిపోయి ఉంటున్నాయి. ఉన్నత అధికారులు స్పందించి ఈ గ్రామం లో సమస్య లకు చరమగీతం పాడలని, గ్రామానికి సెక్రటరీ ని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా ఇంచార్జ్ మంత్రి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన

**బొబ్బిలి :** విజయనగరం జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన)ఈ సమావేశం లో పాల్గొని, బొబ్బిలి నియో జక వర్గ సమస్యలను గురించి మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా నియోజకవర్గంలో ఉన్న రహదారుల దుస్థితిని గురించి ప్రస్తావించి,అందుకు కారణాలను వివరించారు. అంతర్రాష్ట్ర రహదారిపై ఉన్న పారాది వంతెన కుంగిన కారణంగా భారీ వాహనాల రాకపోకలను బొబ్బిలి పట్టణం ద్వారా తెర్లాం, బాడంగి మీదుగా మళ్లించవలసి వచ్చిందని,అందువలన నియోజకవర్గంలో రోడ్లన్నీ పాడయ్యాయని తెలిపారు.పారాది వంతెన నిర్మాణం వచ్చే సంవత్సరం వర్షాకాలంలోగా పూర్తిచేసేలా సహకరించాలని, లేనియెడల దారి మళ్లించిన భారీవాహనాలు కారణంగా బొబ్బిలి పట్టణం,తెర్లాం, బాడంగి,బొబ్బిలి మండలాల రోడ్లు పూర్తిగా దెబ్బతిని వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని తెలిపారు.బొబ్బిలి ఏపీఐఐసీ లో ఉన్న గ్రోత్ సెంటర్లో పరిశ్రమలకు గల అవకాశాలను గురించి ఎమ్మెల్యే తెలుపగా,దానిపై సమీక్ష నిర్వహించి మరిన్ని పరిశ్రమలు వచ్చేలా చూసి, యువతకు ఉపాధి కల్పించేలా చూస్తామని అన్నారు.అలాగే,విద్యుత్ శాఖలో సిబ్బంది కొరతను గురించి మంత్రి దృష్టికి తీసుకువెళ్లి,వీలైనంత త్వరగా సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మంత్రి సానుకూలంగా స్పందించి,బొబ్బిలి నియోజకవర్గం సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు



# ఉపాధి హామీ పనుల ను తనిఖీ చేసిన ఏపీడి పకీరప్ప

**తుగ్గలి నవంబర్ 30 (టుడే పల్లె సాక్షి)** మండలంలోని పగరాయ గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీ డి పకీరప్ప శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులకు వచ్చిన కూలీలకు ప్రతిరోజు రూ 300 వేతనం వచ్చే విధంగా పనులు చేయించాలని ఆయన సిబ్బందికి తెలిపారు. ఉపాధి హామీ పనులు రైతులకు ఉపయోగపడే విధంగా పనులు చేయాలన్నారు. వర్షం నీరు వృధా కాకుండా భూగర్భ జలాలు పెరిగేందుకు అవసరమైన పనులు చేయాలన్నారు. భూమి క్రమక్షాయం చెందకుండా పొలాలు సరిహద్దులలో కూడా ఉపాధి పనులు చేయాలని తెలిపారు. అలాగే వ్యవసాయ బోరుబావులు ఉన్న రైతులు, సాగునీటి సౌకర్యం ఉన్న రైతులు ఉపాధి హామీ నిధులతో పండ్ల తోటలు సాగు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం మండలంలో అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు పెట్టాలని ఆయన సిబ్బందికి తెలిపారు. ఎవరైనా గ్రామాల నుండి వలసలకు వెళితే సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లు పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండలంలో కూలీల హాజరు శాతం పెరిగే విధంగా చూడాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ హేమ సుందర్, జూనియర్ ఇంజనీర్ ప్రదీప్, టెక్నికల్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాము, సీనియర్ మెటీలు మహేష్ రెడ్డి, రంగారెడ్డి, చంద్రమోహన్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



# పీకలబెట్ట గ్రామంలో... కార్తీకమాసంకు వీధులైట్లు

**గ్రామ సర్పంచ్ మూలింటి లక్ష్మి**

**గ్రామ వైసిపి నాయకులు మూలింటి మూకిరెడ్డి**

**గ్రామంలో ఎక్కడైనా వీధీ లైట్ వెలగకపోతే సమాచారం ఇవ్వండి**

**పెద్దకడబూరు,నవంబర్ 30 టుడే పల్లెసాక్షి** మండల పరిధిలోనే పీకల బెట్ట గ్రామంలో కార్తీకమాసం సందర్భంగా సర్పంచ్ మూలింటి లక్ష్మి గ్రామ వైసిపి నాయకులు మూలింటి ముఖారెడ్డి శనివారం గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఎల్ఈడీ లైట్లు వేయించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ గ్రామంలో పంచాయతీ నిధులతో కార్తీక్ మాసం సందర్భంగా గ్రామం లో వీధిలైట్లను వేయడం జరిగిందని ఎక్కడైనా కాలనీలో వీధిలైటు వెలగకపోతే సమాచారం అందించండి అంటూ గ్రామ ప్రజలకు తెలియజేశారు. అంతేకాకుండా గ్రామంలో సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని సమస్యలు ఉన్నచో మా నాయకుల ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ నాగరాజ్,గ్రామ పెద్దలు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మఠం లో జిల్లా ఎస్పీ బిందూ మాధవ్ ఐపిఎస్

**ఘన స్వాగతం పలికిన పీఆర్వో ఐ.పి.నరసింహ మూర్తి.**


**మంత్రాలయం నవంబర్ 30 టుడే పల్లె సాక్షి** ప్రముఖ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్నూలు జిల్లా ఎస్పీ బిందూ మాధవ్ ఐపిఎస్ శనివారం కుటుంబ సమేతంగా విచ్చేశారు. వీరు శ్రీ మఠం కారిడార్ కు చేరుకోగానే శ్రీ మఠం పీఆర్వో ఐపి నరసింహ మూర్తి ఘన స్వాగతం పలికారు.వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ ను దర్శించుకొని విశేష మంగళ హారతులు చేపట్టారు.అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో పీఆర్వో ఐ.పి.నరసింహ మూర్తి, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, సహాయ పీఆర్వో హొన్నాళ్ళి వ్యాసరాజ్ ఆచార్, మంత్రాలయం సీఐ రామాంజులు, ఎస్సై పరమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# తెదేపా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ జ్యోతి

**దంపతులను కలిసిన తెదేపా మండలం నాయకులు....**

**హొళగుంద,నవంబర్,30,టుడే పల్లెసాక్షి :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి శ్రీ వైకుంఠం శివప్రసాద్, రాష్ట్ర తెలుగు మహిళ నాయకురాలు వైకుంఠం జ్యోతి లను హొళగుంద మండల టిడిపి కన్వీనర్ తుంబలం తిప్పయ్య, టిడిపి సీనియర్ నాయకుడు తోక వెంకటేష్, టిడిపి యువనాయకులు ఖాదర్ బాషా, రారావి అభిషేక్, రొడ్డే మల్లయ్య, తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైకుంఠం శివప్రసాద్,జ్యోతి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం బడుగుబలహీన వర్గాలకు బాసటగా నిలిస్తుందని, ప్రజల సంక్షేమం మరియు జీవిత భద్రతలకు సభ్యత్వం అత్యవసరమని, సభ్యత్వం యొక్క ఉపయోగం, విలువలను క్షుణ్ణంగా వివరించి వాడవాడల బాధ్యతాయుతంగా సభ్యత్వ నమోదును నిర్వహించాలన్నారు.వారి ఆదేశానుసారం హొళగుంద మండల వ్యాప్తంగా నూతన ఉత్తేజంతో సభ్యత్వ నమోదును నిర్వహిస్తామని ప్రజలకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ద్వారా ప్రమాదవశాత్తు సంభవించే మరణాలకు 5 నుండి 15 లక్షల భారీ ఇన్సూరెన్స్ కవరేజ్ గురించి అవగాహన కలిగించడంతో పాటు ప్రజల సంక్షేమం, సాధికారతలకై సభ్యత్వం ఎంతో ఉపయోగకరమైనదని హొళగుంద మండల కన్వీనర్ తుంబళం తిప్పయ్య తెలిపారు.



# అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు

**డిఎస్పి వెంకట్రామయ్య హెచ్చరిక**

**తుగ్గలి నవంబర్ 30,టుడే పల్లెసాక్షి** గ్రామాలలో ఎవరైనా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని పత్తికొండ డి.ఎస్.పి వెంకట్రామయ్య హెచ్చరించారు. ఫ్యాక్షన్ గ్రామమైన శభాష్ పురం గ్రామాన్ని శనివారం సాయంత్రం పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య ఆధ్వర్యంలో పత్తికొండ సబ్ డివిజన్లోనే సిఐ లు, ఎస్ఐ లు పోలీసులు సందర్శించారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు ఇల్లును ,మద్యం అక్రమంగా అమ్ము తున్నారన్న అనుమానం ఉన్న వారి ఇల్లును పోలీసులు తనిఖీ చేశారు. అనంతరం పోలీసులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఎస్పి వెంకటరామయ్య మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అసంఘిక కార్యకలాపాలని నిర్వహించిన అల్లర్లు చేసిన అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించిన అలాంటి వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పత్తికొండ సబ్ డివిజన్లో ప్రత్యేకంగా శభాష్పురం గ్రామం పై పోలీసులు నిఘా వేసి ఉంచారని తెలిపారు. ఏ చిన్న సంఘటన జరిగిన ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ ,తుగ్గలి, జొన్నగిరి ఎస్సైలు కృష్ణమూర్తి, శేఖర్, సబ్ డివిజన్లోని సిఐ లు, ఎస్సైలు, పోలీసులు పాల్గొన్నారు.





APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

# ఇండస్ట్రియల్ శిక్షణలో విద్యార్థులు

**బద్వేలు, నవంబర్ 30: పల్లె సాక్షి ప్రతినిధి** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బద్వేల్ నందు వృత్తి విద్యా నైపుణ్యాలను విద్యార్థులకు పెంపొందించుటలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు బేరి సునీల్ కుమార్, వై. వాసుదేవరెడ్డి లు అలుపు లేకుండా తమ బోధనతో పాటు ఫీల్డ్ విజిట్స్ తరచుగా నిర్వహిస్తూ విద్యార్థులకు శిక్షణలో మరింత ఆసక్తిని పెంపొందిస్తున్నారు. ఇండస్ట్రియల్ విజిట్స్ లో భాగంగా నేడు బద్వేల్ ఉప విద్యుత్ కేంద్రాన్ని 60 మంది నైన్త్ మరియు టెన్త్ విద్యార్థులతో సందర్శించడం జరిగింది. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిన్నయ్య మాట్లాడుతూ విద్యుత్ సంస్థ జెన్కో, ట్రాన్స్కో మరియు డిస్ట్రిబ్యూషన్ అను మూడు విభాగాలుగా విభజించి తమ పనితీరును ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకునే విధానాన్ని సవివరంగా వివరించడం జరిగింది. విద్యార్థులు అందరిని సబ్ స్టేషన్ లోకి అనుమతించి ప్రతి డివైస్ ని, విడి భాగాల్ని చూపిస్తూ అవి పని చేసే తీరును,






వాటిని వాడుకుని ప్రజలకు విద్యుత్ సౌకర్యం ఎలా అందించొచ్చో తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థితో తమ ప్రశ్నల ద్వారా సమాధానం రాబట్టుతూ సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. వృత్తి విద్యా నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో విద్యార్థులు ప్రయోజకులుగా తయారవ్వడానికి శిక్షణ దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. యం. కరిముల్లా, ఉపాధ్యాయులు ఓ. సుభాష్ చంద్రా రెడ్డి, కే. శివప్రసాద రావు, చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, పి. రవీంద్రారెడ్డి, ఎం. రవీంద్రారెడ్డి మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమణల జోరు..

## ముురుగుతో బేజారు..!

**బెల్లంకొండ నవంబర్ 30,పల్లె సాక్షి,** అసలే వర్షాలు ఆపై వ్యాధుల కాలం అందుకు పారిశుద్ధం లోపాలే కారణమవుతున్నాయి.డ్రెయిన్ లలో మురుగు పారుదల సక్రమంగా





ఉంటే వ్యాధులు తలెత్తే అవకాశం తక్కువ.డ్రెయిన్ల ఆక్రమణకు గురికావడంతో రోజువారి పారిశుధ్య నిర్వహణకు అవరోధాలు ఏర్పడుతున్నాయి. మండల కేంద్రంలో ఇలాంటి పరిస్థితి స్థానికులకు ఆందోళనకు గురిచేస్తుంది.పంచాయితీ అధికారులు పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో అక్రమాణాల పర్వం యదేచ్ఛగా సాగుతుంది.గ్రామంలో పలు విధుల నుండి ప్రధాన రహదారికి మురుగునీరు డ్రెయినేజీ ద్వారా చేరుతుంది.డ్రెయిన్లు పరిశుభ్రంగా ఉంటే పారుదల సక్రమంగా సాగే అవకాశం ఉంటుంది.కాగా రహదారికు ఒకవైపు డ్రెయిన్ ఆక్రమాల పాలవడంతో పారిశుద్ధ్య నిర్వహణకు ఇబ్బందిగా ఉంటుంది. కాలువపై ఆక్రమణదారులు మెట్లు.. సగం గది కాల్వ పై ఉండటంతో పారిశుద్ధ్య నిర్వహణ ప్రశ్నార్థకంగా మారుతుంది. కాలువల్లో పెద్ద మొత్తంలో వ్యర్థాలు నిలిచి మురుగు పారుదలపై ప్రభావాన్ని చూపి దోమలు వృద్ధి చెందుతున్నాయి.తద్వారా ప్రజలు వ్యాధుల బారిన పడాల్సి వస్తుంది. ఇప్పటికైనా పారిశుద్ధ్యం,ఆరోగ్య, పంచాయితీ పాలకులు అధికారులు సమన్వయంతో ఆక్రమణను అరికట్టి వ్యాధుల బారి నుంచి విముక్తి కలిగించాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు




**మంత్రాలయం నవంబర్ 30 టుడే పల్లె సాక్షి** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలో కర్ణాటక మద్యాన్ని శనివారం పట్టుకున్నట్లు మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. కాచాపురం గ్రామానికి చెందిన రాఘవేంద్ర అనే వ్యక్తి కర్ణాటక మద్యం తరలిస్తున్నాడన్న సమాచారం రావడంతో అతని వద్ద సోదాలు చేయగా 90 ఎంఎల్ 186 టెట్రా ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. దీంతో రాఘవేంద్రను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల...

# అవగాహన సదస్సు





**మంత్రాలయం నవంబర్ 30 టుడే పల్లె సాక్షి** మంత్రాలయం మండలం మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పలు అంశాల మీద మాధవరం గ్రామ ప్రజలకు మరియు సచివాలయ సిబ్బందికి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మహిళలు మరియు చిన్న పిల్లలపై జరిగే నేరాల గురించి, బాల్య వివాహాలు, రోడ్డు ప్రమాదాల గురించి అలాగే సైబర్ నేరాల పట్ల ఆయన అవగాహన కల్పించారు. తప్పు చేస్తే వాటికున్న సెక్షన్ల ఆధారంగా శిక్షల గురించి కూడా విద్యార్థులకు తెలియజేశారు. సచివాలయ సిబ్బంది కూడా ఉన్నారు.

## సవదట్టి యల్లమ్మ దేవాలయంలో

# ఘనంగా దీపోత్సవం...



**హొళగుంద, నవంబర్ 30, పల్లె సాక్షి** : హొళగుందలో సవదట్టి యల్లమ్మ దేవాలయంలో కార్తీక దీపోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.రేణుక యల్లమ్మ దేవికి ప్రత్యేకంగా పూజలు చేసి, వివిధ ఆకారాలలో అలమరిచిన దీపాలను మహిళలు ఓం నమః శివాయ నినాదాలతో దీపాలను వెలిగించారు.దీపాలతో దేవికి హారతి పట్టారు.వచ్చిన భక్తులకు ప్రసాదాలు అందించారు.

## కన్నుల పండుగగా శ్రీ పద్మనాభతీర్థుల

# మధ్యారాధన మహోత్సవం

**పద్మనాభ తీర్థుల మధ్యారాధన పురస్కరించుకొని బృందావనానికి విశేష పంచామృతాభిషేకం**

**శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజి అమృత హస్తాలతో భక్తులకు ముద్రాధారణ**


**మంత్రాలయం నవంబర్ 30 టుడే పల్లె సాక్షి** పవిత్ర తుంగభద్రా నది తీరాన వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధ్య గురువులైన శ్రీ పద్మనాభ తీర్థుల మధ్యారాధనను పురస్కరించుకొని కర్ణాటక రాష్ట్రం గంగావతి జిల్లా నవ బృందావన్ (ఆనే గుంది) లోని శ్రీ పద్మనాభ తీర్థుల బృందావనానికి మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థుల స్వామీజీ అమృతాస్తాలతో విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు.శ్రీ పద్మనాభ తీర్థుల బృందావనానికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజి అమృత హస్తాలతో విశేష జల,క్షీర,ఫల పంచామృతాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం వివిధ రకాల విశేష పుష్పాలతో ఆకర్షణీయంగా చూడముచ్చటగా అలంకరించారు.శ్రీ మఠం పీఠాధిపతులు విశేష మంగళహారతులు చేపట్టారు. శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజి సంస్థాన పూజలో భాగంగా శ్రీ మాన్ మూల రామ పూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ముద్రాధారణను చేపట్టారు.ఈ కార్యక్రమంలో శ్రీ మఠం శిష్య బృందం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఒకరోజు ముందే పింఛన్ల పండుగ...

**హొళగుంద, నవంబర్ 30, పల్లె సాక్షి** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకరోజు ముందే పింఛన్ల పండుగ వచ్చిందని తెలుగుదేశం పార్టీ నాయకుడు బుడగ జంగాల రామాంజిని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజా సంక్షేమంలో రాజీ పడకుండా ఒకటవ తేదీ



ఆదివారం కావడంతో ఒకరోజు ముందే నవంబర్ 30న పింఛన్ల పంపిణీ చేపట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా స్థానిక బుడగ జంగాల కాలనీ,7 వ వార్డు, బీసీ కాలనీలలో ఉదయం 5:30 గంటల నుండి పెన్షన్ పంపిణీ చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడగ జంగాల నాయకులు రామయ్య, గోవిందు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నకడబూరు గ్రామం పెన్షన్ దారులు

# చంద్రబాబుకు కృతజ్ఞతలు

**టిడిపి మండలం ప్రధాన కార్యదర్శి దశరథ రాముడు వెల్లడి**

**పెద్దకడబూరు,నవంబర్ 30 టుడే పల్లెసాక్షి** మండల పరిధిలోని చిన్న కడబూరు గ్రామంలో నిరుపేదలకు అందిస్తున్న ఎన్టీఆర్ పెన్షన్ దారులకు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కి శనివారం టిడిపి మండల ప్రధాన కార్యదర్శి దశరథ రాముడు ఆధ్వర్యంలో పెన్షన్ దారిలో ప్రత్యేక అభినందనలు తెలియజేశారని వారు తెలిపారు. సందర్భంగా వారు తెలియజేస్తూ వికలాంగులు, వితంతువులు, వృద్ధులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారని వారన్నారు.ఒక్క నెల తప్పితే రెండవ నెల తప్పితే పెన్షన్లు తీసుకునే అవకాశం కల్పించారు.2019 వరకు ఇచ్చినట్లుగా అదే అవకాశాన్ని మళ్లీ ఇవ్వడం సంతోషంగా ఉంది అలాగే ఒకటవ తారీఖున ఆదివారం సెలవు కావడం వలన ఒక్కరోజు ముందుగా శనివారం రోజే ప్రారంభించడం ఎంతో శుభదాయకమైనదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దకడబూరు మండల ప్రధాన కార్యదర్శి దశరథ రాముడు బూత్ కన్వీనర్ బంగి రామాంజనేయులు,డోలు రామాంజనేయులు,నరసన్న, కలగట్ల రామాంజనేయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.





## పండుగలా ముందస్తు

# పెన్షన్ పంపిణీ కార్యక్రమం



**హొళగుంద నవంబర్ 30 పల్లె సాక్షి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఐటీ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరి, కన్వీనర్ తిప్పయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక బీసీ కాలనీ, బుడగ జంగాల కాలనీ, మరియు వివిధ కాలనీలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛను ను లబ్ధిదారులు చెంతకు వెళ్లి వాడ వాడల వాడ వాడల ఇంటింటికి వెళ్లి తలుపుతట్టి మరీ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి చిదానంద, ప్రసాద్, తెలుగుదేశం నాయకులు జంగాల లక్ష్మన్న కురువ మల్లికార్జున మరియు కాలనీవాసులో తెలుగుదేశం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల కోసం ఎడ్ల బండిపై రైతు యాత్ర

**దొర్నిపాడు నవంబర్ 30 టుడే పల్లె సాక్షి** రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి అందులో దేశానికి వెన్న ముఖలాగా ప్రజలకు పట్టెడు అన్నం పెట్టే రైతుల సమస్యలపై రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ను కలిసేందుకు ఎడ్ల బండి పై రైతు యాత్ర చేస్తున్న రైతు నవీన్ రెడ్డి రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో పాదయాత్రలు ,బస్సు యాత్రలు చేస్తూ రైతుల సమస్యలను వారి రాజకీయ లబ్ధి కోసం తెలుసుకుంటూ నారే గాని వాటి పరిష్కారానికి ఏ చర్యలు తీసుకోలేదని రైతు నవీన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడురైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ఈయన హిందూపురం నియోజకవర్గం శాసనకోట గ్రామం పరిగి మండలం నుండి తన సొంత ఎడ్ల బండి పై మంగళగిరి కి బయలుదేరినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరం ఉద్యోగాలు వైపు కాకుండా వ్యవసాయం వైపు కు వచ్చేలా చర్యలు తీసుకోకుంటే ముందు




ముందు వ్యవసాయం కనుమరుగు అవుతుందన్నారు ప్రస్తుత టెక్నాలజీ కాలంలో రైతు బిడ్డకు పెళ్లి కావాలంటే కూడా పిల్లనిచ్చే పరిస్థితి లేదంటున్నాడు యువ రైతులు ముందుకు రావాలంటే ప్రభుత్వం వారికి ఆర్థిక సాయం అందించాలని ఆయన కోరారు ప్రతి వస్తువుకు ఎమ్మార్పీ ధర ఉంటుంది కానీ రైతు పండించే ధాన్యానికి మాత్రం దళారులు చెప్పినట్టే నడుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని ఆయన కోరారు ఆడపిల్ల ల ఆత్మ రక్షణకొరకు పాఠశాలలు కళాశాలలో కరాటే వంటి విద్యలను నేర్పించాలన్నారు యంత్రాల ద్వారా వ్యవసాయం చేయడం వల్ల మనుషులకు పని కరువై పశుసంపద కూడా తగ్గిపోతుందన్నారు రైతు సమస్యలపై సాగిస్తున్న ఎడ్ల బండి యాత్రను చూసిన ప్రభుత్వం స్పందించి రైతు సమస్యలను పరిష్కరిస్తుందని కోరుచున్నాను

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

# రాంపల్లి లో పేదలకు పింఛన్లు పంపిణీ

**తుగ్గలి నవంబర్ 30 (టుడే పల్లె సాక్షి)** మండలం పరిధిలోనే రాంపల్లి గ్రామంలో శనివారము పింఛన్లను లబ్ధిదారులకు టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు



పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనే పేద ప్రజలకు ప్రభుత్వం పంపిణీ చేసే పింఛన్ లు వరము లాంటివని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో మధ్యాహ్నానికి పింఛన్ల పంపిణీ కార్యక్రమం పూర్తయిందని తెలిపారు .ఇంకా ఎవరైనా వివిధ కారణాలవల్ల పింఛన్లు తీసుకోకపోతే అలాంటివారు వచ్చే నెలలో కూడా రెండు నెలలు పింఛను ఒకేసారి తీసుకువచ్చని తెలిపారు. త్వరలో మరి కొంతమందికి కొత్త పింఛన్లు మంజూరు అవుతాయని తెలిపారు. ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుమన్ తదితరులు పాల్గొన్నారు

# స్వామివారికి స్వర్ణ కంఠ భరణం బహుకరణ




**మహానంది. నవంబర్ 30. పల్లెసాక్షి...** శ్రీ మహానందీశ్వర స్వామి వారికి దేవస్థానానికి చెందిన అర్చకులు నాగేశ్వర శర్మ శ్యామల దంపతులు శాంతిరం భట్ మరియు శ్రీశైలం దేవస్థానం అర్చకులు చెందూరి జ్యోతి స్వరూప్ స్వామివారికి 41 గ్రాములగ స్వర్ణ కంఠాభరణాన్ని మహానంది దేవస్థానం కార్య నిర్వహణ అధికారి శ్రీనివాస్ రెడ్డి గారికి అందజేశారు...

### STU జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశము

# విజయవంతం చేయండి

**రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు**

**కర్నూలు, నవంబర్,30,టుడే పల్లెసాక్షి :** రాష్ట్రోపాధ్యాయ సంఘం (STU) కర్నూలు జిల్లా 78వ వార్షిక కౌన్సిల్ సమావేశం డిసెంబర్ ఒకటవ తేదీ ఉదయం 10 గంటలకు STU



భవన్ కర్నూలు యందు జరుగుతుందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సమావేశంలో విద్యారంగ సమస్యలు మరియు ఉపాధ్యాయుల సమస్యలు 117జీవో, CPS, PRC కమిటీ, IR, సరెండర్ లీవు బకాయిలు, బదిలీలు, ప్రమోషన్లు, బోధనేతర పనుల పై చర్చ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. కావున ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిధులు గా పూర్వపు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ కత్తి నరసింహారెడ్డి గారు, STU రాష్ట్ర అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులు శ్రీ సాయి శ్రీనివాస్ గారు,శ్రీ మల్లు రఘునాథరెడ్డి గారు హాజరవుతారని తెలియజేశారు...

### హనుమాపురం గ్రామంలో...

# ఇరువురు మధ్య ఘర్షణ

**ఘర్షణపై కేసు నమోదు ఎస్ఐ పి.నిరంజన్ రెడ్డి వెల్లడి**



**పెద్దకడబూరు,నవంబర్ 30 టుడే పల్లెసాక్షి :** మండల పరిధిలో హనుమపురం గ్రామానికి చెందిన బోయ కోతి పెద్దయ్య అదే గ్రామానికి చెందిన గొల్ల బసప్పతోపాటు తన పొలముకు వెళ్లి హనుమపురం గ్రామం వెలపలగల ఎల్ఎల్సి కాలువపై తన మోటార్ సైకిల్ పై వస్తుండగా అదే గ్రామానికి చెందిన పంగ శీను,పంగ వెంకటేశు,పంగ పెద్దయ్య మరియు ఇంకా ఐదు మంది మోటార్ సైకిల్ ను శనివారం అడ్డగించి కొట్టి రక్త గాయాలు కలగజేసి బెదిరించినారని దీనికి అంతటి కారణం అదే గ్రామానికి చెందిన కొక్కి నాగేష్ పొలంలోని పైపులు వేసుకునే విషయంలో ఫిర్యాదు పెద్ద మనిషిగా ఉండి ముద్దాయిలకు అనుకూలంగా చెప్పనందున అది మనసులో పెట్టుకొని ఈ విధంగా చేసినారని ఫిర్యాదు రిపోర్ట్ మేరకు పెద్దకడుబూరు ఎస్సై పి.నిరంజన్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మండల ప్రజలు చట్టాన్ని ఎవరి చేతిలోకి తీసుకోవద్దండి ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి సమస్యను విన్నవించుకోండి.ఈ సంఘటనలో పాల్గొనిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శనివారం విలేకరులకు తెలియజేశారు.

# లక్ష్మీనారాయణ మృతి పార్టీకి తీరని లోటు

**ఎంపీపీ చన్నపరెడ్డి పద్మ**



**బెల్లంకొండ నవంబర్ 30,పల్లె సాక్షి,** మాచయపాలెం గ్రామ సీనియర్ వైకాపా నాయకులు ఆ గ్రామ సర్పంచ్ రామన బోయిన ఆది గోపాలరావు తండ్రి రామన బోయిన లక్ష్మీనారాయణ(55)మృతి పార్టీకి తీరని లోటని ఎంపీపీ చన్నపరెడ్డి పద్మ అన్నారు. శనివారం లక్ష్మీనారాయణ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. గ్రామంలో లక్ష్మీనారాయణ పార్టీ కోసం చేసిన సేవలను గుర్తు చేశారు. లక్ష్మీనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. లక్ష్మీనారాయణ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో జెడ్పిటిసి గాదె వెంకటరెడ్డి చింతా రెడ్డి సాయి రెడ్డి న్యూ చిట్యాల సర్పంచ్ బి.నరసింహ నాయక్ నక్క ఈశ్వరయ్య వైకాపా నాయకులు తదితరులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వంలో పెన్షన్ దారుల కళ్ళలో ఆనందం..

**ఒకే నెలలో రెండు సార్లు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు....ఈ ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదే.**

**అవ్వ తాతలకు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎన్, రాఘవేంద్ర రెడ్డి,**

**జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి వాల్మీకి బి. లక్ష్మన్న, బిజెపి ఇంచార్జ్ ఎన్.విష్ణువర్ధన్ రెడ్డి, ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు**

**మంత్రాలయం నవంబర్ 30 టుడే పల్లె సాక్షి:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు వరుసగా ఆరవనేల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వృద్ధులకు,వికలాంగులకు అలాగే పెన్షన్ లబ్ధిదారులకు మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి , జనసేన ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మన్న, బిజెపి ఇంచార్జ్ ఎన్.విష్ణువర్ధన్ రెడ్డి, సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ చేశారు.అనంతరం ఎన్.రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఒకే నెలలో రెండవసారి పెన్షన్ పంపిణీ చేయడం అనేది లబ్ధిదారులకు ఎంతో సంతోషకరమైన విషయమని,గత వైసిపి పాలనలో ఒకటవ తేదీ ఆదివారం వస్తే మూడో తేదీ పెన్షన్ పంచే వాళ్ళని ఇప్పుడు ఆ సమస్య లేకుండా ఒకరోజు ముందే పెన్షన్ పంపిణీ చేసి లబ్ధిదారు కళ్ళలో కూటమి ప్రభుత్వం ఆనందం చూస్తుందని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆర్.లక్ష్మయ్య ,జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్ పోలి శివ,వీరేష్,బంద్రాళ్ళ నరసింహులు, ఉసెని,హనుమంతు, ఈరన్న,బాలరాజు,జనసేన యేసేబు, చిదానంద,నాగన్న, చాకలి శివ, వెంకటరాముడు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





### ఒకరోజు ముందే లబ్ధిదారులకు పెన్షన్ పంపిణి చేస్తున్న ఘనత

# చంద్రబాబుకి దక్కిందని టీడీపీ 5 వార్డు రంగస్వామి గౌడ్



**ఎమ్మిగనూర్ నవంబర్ 30 పల్లె సాక్షి** నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం,ఎమ్మిగనూరు లో రెండవ సారి ఎమ్మెల్యే గా గెలిచినా మన ప్రియతమ నాయకులు డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు డిసెంబర్ 1వ తేదీ ఆదివారం కావడం తో ఒకరోజు ముందే అంటే నవంబర్ 30 వా తేదీ నాడే ఇంటింటికి పెన్షన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా 5వ వార్డ మాజీ కౌన్సిలర్ రంగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి కార్యకర్త, బూత్ ఇంచార్జలు, కలిసి 5వ వార్డుకు సంబంధించిన పింఛన్దారులకు ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయకత్వంలో ఇంటింటికి పెన్షన్ అందిస్తున్నామని, వారికీ వివరించి లబ్ధిదారులకు పింఛన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, వార్డులో ఉన్న కార్యకర్తలు, గోల్డ్ ఈరన్న గోవిందు నాగరాజు సూరి రాజు ఎల్లప్ప చిన్న గోవిందు లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు

### ఎమ్మిగనూరులోఎయిడ్స్‌పై

# అవగాహన ర్యాలీ

**ఎయిడ్స్ నివారణకు అవగాహనే ప్రథమ ఆయుధం..**

**ఎయిడ్స్ అంటు వ్యాధి కాదు అంటించుకొనే వ్యాది**

**ఎమ్మిగనూరు నవంబర్ 30 పల్లె సాక్షి :** ఎమ్మిగనూరు పట్టణం బాలికల జూనియర్ కళాశాల , బాలికల ఉన్నత పాఠశాల విజయ మహిళా మండలి స్వచ్ఛంద సంస్థ




ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఎయిడ్స్ నివారణ అవగాహన ర్యాలీని డిఎస్పీ ఉపేంద్ర బాబు ఎమ్మిగనూరు మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న అనారోగ్య సమస్యల్లో ఎయిడ్స్ మొదటి స్థానంలో ఉందని , ఇది వ్యాపించడానికి పేద , ధనిక , జాతి తో సంభందం లేకుండా కేవలం అసురక్షిత లైంగిక సంబంధాలు , అజాగ్రత్తగా ఇంజక్షన్ నీడిల్స్ వాడటం వలన వస్తుందని , కావున ప్రజలు ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి విషయంలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని , అసురక్షిత లైంగిక సంబంధాల ద్వారా ఎయిడ్స్ వ్యాపిస్తుందని , అది సోకితే శరీరంలో వ్యాది నిరోధక శక్తి క్షీణించి చివరకు మనిషి విలువైన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని , దాని వలన కుటుంబాలు రోడ్డున పడతాయని ఆయన చెప్పారు , ఎయిడ్స్ అంటు వ్యాది కాదని , ఇతరుల నుండి అంటించుకొనే వ్యాది అని దాని బారిన పడకుండా ప్రజలు నిత్యం జాగ్రత్తగా ఉండాలని ప్రిన్సిపాల్ విజయరాణి అన్నారు , కళాశాల ఎన్ ఎస్ ఎస్ అధికారి హరి కుమార్ , మహిళా మండలి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులు పట్టణంలో వైఎస్ఆర్ కూడలి నుండి సోమప్ప కూడలి ఇండోర్ స్టేడియం మీదుగా కళాశాల వరకు ర్యాలీ నిర్వహించి ఎయిడ్స్ బారిన పడవద్దు జీవితం నాశనం చేసుకోవద్దు , ఎయిడ్స్ కు నివారణే ఏకైక మార్గం అని ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసులు , బాలికల ఉన్నత పాఠశాల అధ్యాపక సిబ్బంది , విజయ మహిళా మండలి నిర్వాహకులు ఓంకార ఆచారి , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

### నేడే రాజ్యాంగ లక్ష్యాలు దాని ప్రాముఖ్యత

# అనే అంశంపై సెమినార్



**ఎమ్మిగనూరు :నవంబర్ 30 పల్లె సాక్షి** భారత రాజ్యాంగ లక్ష్యాలు దాని ప్రాముఖ్యత అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని శివ సర్కిల్లో గల కెవిపిఎస్ జిల్లా ఉప కార్యాలయంలో డిసెంబర్ ఒకటో తేదీ సాయంత్రం ఐదు గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సెమినార్ నందు సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి గోవిందు, సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి రంగన్న, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసిం వలి, సిపిఐ( ఎం ఎల్) న్యూ డెమోక్రసీ కార్యదర్శి రాజు యు టి ఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు దేవేంద్ర బాబు ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ ఎం డి ఖాదిర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం హాజరవుతారు తెలిపారు. ఈ సమావేశానికి కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ తిమ్మన్న అధ్యక్షత వహిస్తారని తెలిపారు

# దేశంలోనే పింఛన్ల పంపిణీలో అగ్రగామి

**ఉయ్యాలవాడ, నవంబర్ 30:( టుడే పల్లె సాక్షి)** భారతదేశంలోనే ఆయా రాష్ట్రాలు అందజేస్తున్న పింఛన్ల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా రూ.4000 పింఛన్ ను అందజేస్తూ దేశంలోనే అగ్రగామిగా నిలిచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం మండలంలోని సర్వాయిపల్లె గ్రామంలో జిల్లాలోనే మొట్టమొదటి సారిగా పూర్తి అయిన రూ. 2.30 లక్షలతో నిర్మించిన మినీ గోకులం షెడ్డు ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గృహాల వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం అప్పులు వస్తే గాని ఐదు ఆరు తేదీలలో పింఛన్ అందచేసే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ప్రతినెలా 1వ తేదీనే లబ్ధిదారుల గృహాలకు వద్దకు వెళ్లి పింఛన్ సొమ్మును అందజేయడం జరుగుతొందన్నారు. డిసెంబర్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందుగానే పింఛన్ డబ్బులను లబ్ధిదారులకు అందజేయడం చంద్రబాబు నాయుడు తీసుకున్న చొరవనే కారణమన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిడి రమణయ్య, ఏడిఏ వరప్రసాద్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, తహశీల్దార్ శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మారంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కూడాల నారాయణరెడ్డి, ఆవుల శంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# పెద్దకడబూరు సివిల్ రైట్స్ డే కార్యక్రమం పై అవగాహన

**కోసిగి సీఐ.మంజునాథ్ .. స్థానిక ఎస్సై పి.నిరంజన్ రెడ్డి**

**పెద్దకడబూరు,నవంబర్ 30 టుడేపల్లెసాక్షి :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలోని స్థానిక గ్రామ సచివాలయం నందు కోసిగి సీఐ మంజునాథ్ ఆధ్వర్యంలో శనివారం సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని శనివారం స్థానిక ఎస్సై పి. నిరంజన్ రెడ్డి తెలియజేశారు. ఈ సివిల్ రైట్స్ డే సందర్భంగా వారు మాట్లాడుతూ పౌరులకు ఉన్నటువంటి హక్కుల గురించి వివరించి వాటిని ఎలా పొందాలో తెలియజేయడ మైనదని కావున మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన విషయాలను సివిల్ రైట్స్ డే సందర్భంగా అవగాహన తెలుసుకోవాలని లో ఉన్న ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోసిగి సిఐ మంజునాథ్ పెద్దకడబూరు ఎస్ఐ.నిరంజన్ రెడ్డి,ఏ ఎస్ ఐ. ఆనందు, శివరాముడు, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది అయిన సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు మరియు పెద్దకడబూరు విఆర్వోలు, గ్రామంలో ఉన్న గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల


# నెల దాటకముందే అవ్వ తాతకు పెన్షన్

**కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన అవ్వ తాత**

**పెన్షన్ దారులకు పెన్షన్ అందించిన టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి**

**హనుమపురం ఎంపీటీసీ, టిడిపి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు నరవ శశిరేఖ...అవ్వ తాత కళ్ళల్లో ఆనందం**

**పెద్దకడుబూరు,నవంబర్ 30 టుడే పల్లెసాక్షి** మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో ఎన్టీఆర్







భరోసా పెన్షన్ నెల దాటకముందే అవ్వ తాతకు పెన్షన్ అందిస్తున్నారని టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, ఎంపీటీసీ నరవ శశిరేఖ చేతుల మీదుగా శనివారం పెన్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ సమాజంలో పేదరిక నిర్మూలనకు అందిస్తున్న సామాజిక ఎన్టీఆర్ పెన్షన్ దారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించారు. అదేమిటంటే గత ప్రభుత్వం ఒక నెల పెన్షన్ తీసుకుపోతే పెన్షన్ రద్దు చేసేవాళ్ళు అయితే21.11. 2024 రోజున ప్రభుత్వం జీవో నెంబర్ 2629295 ద్వారా పెన్షన్ దారులు మూడు నెలలు ఒకేసారి పెన్షన్ తీసుకునే సౌలభ్యం కలిగించారు. ఎందుకంటే దూర ప్రాంతాలకు వలస వెళ్లిన వాళ్ళు ప్రతినెల పెన్షన్ కొరకు స్వగ్రామం రావడానికి ఎంతో వ్యయ ప్రయాసలకు గురయ్య వాళ్ళు వారందరిని దృష్టిలో పెట్టుకొని ఈ జీవో విడుదల చేయడం జరిగింది. జగన్ ప్రభుత్వంలో ఒకటవ తేదీ సెలవు వస్తే అదే ఆధునిక భావించి పెన్షన్లు ఆలస్యం చేసేవాళ్ళు అయితే చంద్రబాబు ఒకటి సెలవు వస్తే ఒక్కరోజు ముందే పెన్షన్లు ఇచ్చి పేదలను ఆదుకుంటున్నారు. అందుకే పెన్షన్ దారులు కళ్ళలో ఆనందం ఉందని కూటం ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాపురం గ్రామ ఎంపీటీసీ నరవ శశిరేఖ, టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, గ్రామ టిడిపి నాయకులు, పెన్షన్ దారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కడబూరు ఆంజనేయ స్వామికి చిన్న తుంబలం నుండి 62 కాగులు

**ప్రత్యేక కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు చేస్తున్న చిన్నతుంబలం గ్రామస్తులు**

**పెద్దకడబూరు,నవంబర్ 30 టుడే పల్లెసాక్షి** మండల పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నకడుబూరు గ్రామం శ్రీ శ్రీ ఆంజనేయస్వామి వారికి చిన్న తుంబలం నుండి కార్తీక





మాసం సందర్భంగా శనివారం కళాస లతో శ్రీ శ్రీ ఆంజనేయస్వామి మొక్కుబడి ప్రతి సంవత్సరం కార్తీక్ మాంసం 62 కాగులు మొక్కుబడి చేస్తున్నారని గ్రామ పెద్దలు విలేకరులకు తెలియజేశారు. కార్తీక మాసం సందర్భంగా పూజ కార్యక్రమాలు దాసంగం అఖండ భజన కార్యక్రమం జరుగును ద్వారా శ్రీ శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు గ్రామ భక్తుల చేయించడం జరుగుతుందని చిన్నతుంబలం గ్రామస్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నతుంబలం గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలు అందించడమే మా లక్ష్యం

**బద్వేలు, నవంబర్ 30: పల్లె సాక్షి ప్రతినిధి** : బద్వేల్ మున్సిపాలిటీ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడమే మా లక్ష్యం అని బద్వేలుమున్సిపల్ చైర్మన్





రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారము బడ్జెట్ సమావేశం మరియు సాధారణ సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడంజరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజలకు అందుబాటులో ఉంటూఉత్తమ సేవలను అందిం చడమే లక్ష్యం అనీ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ వారికి ఉత్తమ సేవలు అందించడమే తమ జీవిత ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈకార్య క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు ఆయాశాఖ అధికారులు, పాల్గొనడం జరిగినది.

## ప్రతి విద్యార్థిని మరియు... విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**బద్వేలు, నవంబర్ 30: పల్లె సాక్షి ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాల చదువుతున్న ఒకటి నుంచి 10వ తరగతి లోని విద్యార్థిని విద్యార్థులకు



అదేవిధంగా 3-5 సంవత్సరాల పిల్లలందరికీ వారి అంగన్వాడి సెంటర్ నందు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు రావడమైనది, ఈ ఆరోగ్య పరీక్షలు రాష్ట్రమంతటా ప్రతి గురువారం మరియు శనివారము జరగాలని ఆదేశాలు రావడం అయినది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాష్టంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యాప్తంగాబెస్ట్ పాఠశాలను సెలక్షన్ చేయడమైనది , అందులో భాగంగా బద్వేల్ మండలము బద్వేల్ బాయ్స్ ఉన్నత పాఠశాల ను బెస్ట్ పాఠశాల సెలక్షన్ చేయడమైనది, అందులో భాగంగా ఈనెల 27 నుంచి 30 వ తారీఖు వరకు బద్వేల్ లో బాలుర ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు 1559 లక్ష్యము పెట్టుకోగా 1395 మందికి బాయ్స్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సహకారంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వివిధ, కంటికి సంబంధించిన, చెవు, ముక్కు, బరువు,ఎత్తు,తల చుట్టుకొలత బాడీ మార్స్ ఇండెక్స్, రక్తహీనతకు రక్త పరీక్షలు మొదలగు ఆరోగ్య పరీక్షలు నమోదు చేసి హెల్త్ కార్డు ఇవ్వడం అయినది, ఈ కార్యక్రమమునకు డాక్టర్ వై శ్రీనివాసులు, డాక్టర్ జె వినయ్ కుమార్ డాక్టర్ శరత్చంద్ర డాక్టర్ సౌమ్య, ఆప్తమాలిక ఆఫీసర్ సి. హుస్సేన్ య్య హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంకయ్య హెల్త్ సూపర్వైజర్ కే వెంకటమ్మ శివరాం రెడ్డి మరియు బాలుర ఉన్నత పాఠశాల బద్వేల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, ఆశలు,ఏ. ఎన్. యం, లు, సి. హెచ్. ఓ లు పాల్గొన్నారు.

## ఆకాశంలో కారు మబ్బులు.. అన్నదాత గుండెల్లో దడ


**ఉయ్యాలవాడ, నవంబర్ 30:( టుడే పల్లె సాక్షి)** తుఫాన్ ప్రభావంతో ఆకాశంలో కారు మబ్బులు అలుముకున్నాయి. అన్నదాత గుండెల్లో దడ పుట్టిస్తూ ఉంది. శనివారం ఉదయం ఈదు రు గాలులు వీస్తూ చిరుజల్లుల వర్షం మండలంలో కురిసింది. కంకి దశలో ఉన్న వరి పంట నేల వాలింది. పొలాల్లో ఉన్న పంటను పరిశీలించిన రైతులు ఆందోళన చెందుతూ ఉన్నారు. వారం రోజుల నుండి వరి కోతలు ప్రారంభమయ్యాయి. కోత దశకు వచ్చిన వరి నేల వాలడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పంట నూర్పిడి చేసిన వరి దిగుబడులను కల్లాల్లో, రహదారుల వెంట ఆరబెట్టుకున్నారు. వర్షం కురుస్తుండడంతో ధాన్యాన్ని కాపాడుకునేందుకు అన్నదాత పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. అలాగే మినుము, పత్తి, మొక్కజొన్న, పప్పు శనగ సాగుచేసిన రైతులది అదే పరిస్థితి. నేల వాలిన వరిని కోత కోసేందుకు కష్టంగా ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





## ఆలయాల్లో కార్తీక మాస పూజలు

**ఉయ్యాలవాడ,నవంబర్ 30:(టుడే పల్లె సాక్షి)** కార్తీక మాసం చివరి శనివారం మండలంలోని ఆర్.జంబులదిన్నె, ఉయ్యాలవాడ, సుద్దమల్ల, ఇంజేడు గ్రామాల్లో



ఆలయాలకు భక్తులు ఉదయాన్నే చేరుకొని పూజలు చేశారు. అభ యాంజనేయస్వామి, శ్రీ లక్ష్మీనరసింహ కంబగిరి స్వామి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి అభిషేకాలు, ఆకు పూజ, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అర్చకులు లక్ష్మణస్వామి, భాస్కరశర్మ, కమలేష్ శర్మ, అనంతయ్యలు తీర్థప్రసాదాలు అందజేశారు.

## గ్రామాలలో సమస్యలపై దృష్టి పెట్టాలి

**..ఎంపీపీ రమాదేవి**

**అట్లూరు, నవంబరు 30 పల్లె సాక్షి** అట్లూరు మండలంలోని 12 పంచాయతీల పరిధిలోని గ్రామాలలో మౌలిక సమస్యలపై దృష్టి పెట్టాలని స్థానిక ఎంపీపీ పొత్తపీ రమాదేవి, ఎంపీడీవో భాస్కర్ బాబులు అధికారులకు సూచించారు. శనివారం అట్లూరు స్థానిక స్త్రీ శక్తి కార్యాలయము నందు మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీపీ రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలోని సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని




ఎక్కడైనా జటిలమైన సమస్యలు ఉన్నట్లయితే సభా దృష్టికి తీసుకు వస్తే జిల్లా స్థాయి అధికారుల చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖ తరపున ఎంపీ ఈవో రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు పంట నష్టం జరిగినప్పుడు రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ తప్పక చేయించుకోవాలని అలా చేయించుకోవడం ద్వారా రైతులకు నష్ట పరిహారం అందుతుందన్నారు. కావున ప్రతి రైతు పంటలకు ఈ క్రాప్ చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు రాజోలు సుబ్బారెడ్డి మాట్లాడుతూ కామసముద్రం పంచాయతీ పరిధిలోని దళితువాడ, పిచ్చిగుంట్ల కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీ లోని సుమారు 100 కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నారని వారికి గతంలో 104 వాహనము అందుబాటులో ఉండేదని విద్యుత్ వైర్లు అడ్డుగా తగులుతున్నాయని సాకు చెప్పి వాహనం రావడం లేదని ప్రస్తుతం విద్యుత్ వైర్లు తొలగించారని ఇప్పుడైనా 104 వాహనం ఆయా కాలనీలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, ఏపీవో జై చంద్ర,సిహెచ్ఓ మురళీకృష్ణ, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పింఛన్ల పండుగ

**నాయకులు దగ్గర ఉండి పంపిణీ**

**వెల్దుర్తి నవంబర్ 30( పల్లె సాక్షి )** మండలంలో ప్రభుత్వం ఆదివారం సెలవు కనుక 30వ తేదీ శనివారమే పింఛన్లు పంపిణీ కార్యక్రమం సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకుపంపిణీ చేస్తున్నారు. పింఛన్దారులకు గ్రామాలలో తెలుగుదేశం నాయకులు దగ్గర ఉండి పంపిణీ చేస్తున్నారు. వెల్దుర్తిలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు నాయకులు బలరాం గౌడ్ %ఎెజు%శామ్ బాబు ఆదేశాలమేరకు వెల్దుర్తిలో పంపిణీ చేశారు.. మరియు ఎం ఆర్ పి ఎస్ గిడ్డయ్య ఆధ్వర్యంలో 15 పింఛన్లుపంపిణీ చేయడం జరిగింది మరియు గుంటుపల్లిగ్రామంలో తెలుగుదేశం నాయకుడు వెంకట్రాముడు ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. నర్సాపురం గ్రామంలో తెలుగుదేశం నాయకుడు మాజీ సర్పంచ్ రాముడు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.. గ్రామాలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగలా జరిగినది.. ఎమ్మార్వో చంద్రశేఖర్ వర్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# కుప్పగల్ గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్

**ఘనంగా స్వాగతం పలికిన కుప్పగల్ యువజన సంఘము నాయకులు**

**ముఖ్యథితిగా టీడీపీ రాష్ట్ర కార్యానివాహక కార్యదర్శి గుడిసె అది కృష్ణమ్మ**







**ఆదోని,నవంబర్,30,టుడే పల్లెసాక్షి :** నియోజకవర్గం లోని కుప్పగల్ గ్రామములో కార్తీకమాస మహోత్సవం సందర్భ ంగా కుప్పగల్ గ్రామంలో శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ అక్క ఆదేశానుసారం రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిం చడం జరిగింది ఈ సందర్భంగా కబడ్డీలో గెలుపొందిన వారికి (జట్టుకు ) టీడీపీ మాజీ ఇంచార్జ్ గుడిసె అది కృష్ణమ్మ చేతులమీదుగా నగదు బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ,మేకడోన హనుమంతు , ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది మరియు మేకడోన ఆంజనేయులు , మేకడోన లక్ష్మణ్ , మేకడోన వెంకటేష్ ,మేకడోన శ్రీనివాసులు ,కనిగేని ఏర్రిస్వామి , %జ దీ% గోవర్ధన్ , %ఖ% లక్ష్మణ్ , కనిగేని బసవరాజు , కనిగేని ఈరన్న ,మేకడోన కుమార్, మేకడోన తిమ్మప్ప ,మేకడోన తిక్కస్వామి ,ఇంగలపాటి రవి ,కప్పటి తిరుమల , మేకడోన సురేష్ ,తదితరులు పాల్గొనడం జరిగింది యం ఆంజనేయులు కుప్పగల్ (గొనేగండ్ల) మొదటి బహుమతి=12000 కుప్పగల్ జై శ్రీ రామ్ రెండవ బహుమతి=10000 పాలకుర్తి మూడవ బహుమతి=6000 కుప్పగల్ సీనియర్ టీమ్ నాల్గవ బహుమతి=4000 బల్లేకల్ ఐదవ బహుమతి=2000 యం ఆంజనేయులు కుప్పగల్ సర్పంచ్ సాబయ్య గారి నాగిరెడ్డి , ఉప సర్పంచ్ తాయప్ప , తిమ్మప్ప , నరసయ్య , తదితరులు పాల్గొనడం జరిగింది

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com